ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
సోమవారం 13-1-2026 | పేజీలు: 16

## హెల్మెట్ ప్రాణాలను రక్షిస్తుంది


- ప్రతి ఒక్క పోలీసు హెల్మెట్ ధరించి ప్రజలకు ఆదర్శంగా ఉండాలి
- రోడ్డు భద్రత మాసోత్సవాలు సందర్భంగా పట్టణంలో భారీ ద్విచక్ర వాహనాల భారీ ర్యాలీ
- పట్టణంలోని పురవీధుల గుం డా కొనసాగి వాహన నియమా లపై, రోడ్డు నియమాలపై అవ గాహన
- రోడ్డు ప్రమాదాలు ప్రాణాంతకం కాకుండా, ప్రజలు రోడ్డు భద్రత నియమాలను పాటించాలి
- ఈ సంవత్సరం 20% రోడ్డు ప్రమాదాలు తగ్గించడమే ల క్ష్యం
- ద్విచక్ర వాహనదారులు హెల్మె ట్, కార్లలో సీటు బెల్టు, ట్రాఫిక్ నియమాలు పాటిస్తే, ప్రమాదా ల నివారణ సాధ్యం
- రానున్న రోజుల్లో రోడ్డు భద్రత పై పలు అవగాహన కార్యక్ర మాలు
- రాష్ట్ర వ్యాప్తంగా "అరైవ్ అలై మ నూతన రోడ్డు భద్రతా కా ర్యక్రమం ప్రారంభం
- పాల్గొన్న 200 మంది ద్విచక్ర వాహనదారులు
- జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్ల, మండలాల వారిగా బైక్ ర్యాలీ లు
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

15 లో

# గోండుల (ఆదివాసిల) కుంభ మేళ

## సంస్కృతి సాంప్రదాయాలకు నిలువుటద్దం నాగోబా జాతర








13 లో

ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 12, (ప్రజా జ్యోతి)

భారత దేశంలో ఆదివాసి జా తరలలో అతిపెద్ద రెండో జాత ర, తెలంగాణలో ఆదివాసుల రెండో పెద్ద జాతర. ఆదివాసి రాజ్ గోండ్ తెగవారి యొక్క ఆరాధ్య దైవం నాగోబా. ఈ జాతర కేస్లాపూర్ గ్రామం, ఇం ద్రవెల్లి మండలం, అదిలాబాద్ జిల్లాలో ప్రతి సంవత్సరం పు ష్య మాసంలో జరుగుతుంది. ఈ జాతరకి తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, ఛత్తీస్గడ్, మహారాష్ట్ర, ఒడిశా, మధ్యప్రదేశ్ వివిధ రా ష్ట్రాల నుండి ఆదివాసి భక్తులు హాజరవుతారు. ఈ జాతరలో వివిధ కార్యక్రమాలు సంప్ర దా యబద్ధంగా ఆదివాసి పద్ధతిలో నిర్వహిస్తారు. ఆదివాసి తెగలు గోండ్(పర్ధాన్)లో గల మేస్రం వంశస్తుల యొక్క వంశ దేవుని గా నాగోబా (సర్పం)ని ఆ రాధి స్తారు. ఎంతో నియమనిష్ఠలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహణా జరుపుతారు.










# ఘనంగా గోదాదేవి సమేత రంగనాథ స్వామి కళ్యాణం

జన్నారం,జనవరి12(ప్రజాజ్యోతి): జన్నారం మండల కేంద్రంలోని పొనకల్ గ్రామంలో ఉన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో మరియు మండలం లోని రాంపూర్ శ్రీ వెంకటేశ్వర ఆలయం లో సోమవారం ఘనంగా శ్రీ గోదాదేవి సమేత రంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవమును ఘనంగా నిర్వహించారు.పొనకల్ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వేద పండితులు హరిదాసు,శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో ఉదయం నుండే అభిషేకాలు,అర్చనలు, స్వామి వారి కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. కళ్యాణ అనంతరం వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. గ్రామస్తులతో పాటు చుట్టూ ప్రక్క గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో కళ్యాణశీ కు హాజయ్యారు. అనంతరం కళ్యాణ మహోత్సవానికి వచ్చిన భక్తులకు జక్కు భాగ్యలక్ష్మి సత్తయ్య దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ



కళ్యాణంలో పొనకల్ సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్,రాంపూర్ ఆలయంలో ఆలయ నిర్మాణ దాతలు పాలేపు ప్రసాద్ రావు, పాలేపు శ్రీహరి రావు, రిటైర్డ్ తహసీల్దార్ రాజా మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఏబీవీపీ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు.

జన్నారం,జనవరి12(ప్రజాజ్యోతి): ఏబీవీపీ రాష్ట్ర నాయకుడు పందిరి మనీష్ ఆధ్వర్యంలో సోమవారం రోజున స్వామి వివేకానంద 163వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఏబీవీపీ జెండా ఆవిష్కరించి స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతకు స్ఫూర్తి ప్రదాత, దేశ ఔన్నత్యాన్ని నలుమూలలా చాటిన గొప్ప మహోన్నత వ్యక్తి స్వామి వివేకానంద అని కొనియాడారు.ప్రపంచంలో అత్యధిక యువత కలిగిన దేశం మన భారతదేశం అలాంటి యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి అదేవిధంగా ఎవరైనా మత్తు పదార్థాలు తీసుకున్నట్లయితే వెంటనే వారిని మాన్పించే ప్రయత్నం చేయాలని చెప్పారు ఈ కార్యక్రమంలో మండల ప్రెసిడెంట్ కృష్ణ ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ చంద్ర శేఖర్, సాయి



సంజయ్ సెక్రెటరీ స్వరాజ్, ధీరజ్ సోషల్ మీడియా కన్వీనర్ రిశ్వంత్ ప్రభుత్వ కళాశాల ప్రెసిడెంట్ ఈశ్వర్ నాయకులు శ్రీను ,అరుణ్, అనిల్, సాయిరామ్ మరియు బీజేపీ మండల అధ్యక్షుడు మధుసూదన్ రావు,పొనకల్ ఉప సర్పంచ్ అప్పాల జలపతి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు నివాసం వద్ద చీరల పంపిణీ

మంచిర్యాల, 12, జనవరి ( ప్రజా జ్యోతి ): మంచిర్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రేమ్సాగర్ రావు నివాసం వద్ద సోమవారం కీ,,శే,, కొక్కిరాల రఘుపతి రావు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆడపడుచు అండా-దండా మన సాగరన్న అంటూ మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మాజీ డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు ఆడపడుచులకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బతుకమ్మ పండుగకు ఇవ్వవలసిన చీరలను సంక్రాంతి పండుగ సందర్భంగా ఇవ్వడం జరుగుతుందని, ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు గారి ఆధ్వర్యంలో మంచిర్యాల నియోజక వర్గంలోని మంచిర్యాల కార్పోరేషన్ పరిధిలోని (మంచిర్యాల మున్సిపాలిటీ) ఎమ్మెల్యే నివాసం వద్ద 10,11,25, 26,27, 28,29,30,34,35,36 వార్డుల్లోని ఆడపడుచు లందరికీ చీరాలను మంచిర్యాల ఎమ్మెల్యే సతీమణి జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా



సురేఖమ్మ మాట్లాడుతూ మన ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు గారికి ఆరోగ్య బాగోలేక ఈ బతుకమ్మ పండుగకు చీరలు పంపిణీ చేయలేదని, ఇప్పుడు మన ఎమ్మెల్యే ఆరోగ్యం బాగవడంతో నా అక్క చెల్లెలకు సంక్రాంతి పండుగ సందర్భంగా చీరలను పంపిణీ చేయమని చెప్పారన్నారు. అనంతరం ప్రజలందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.. ఖఈ కార్యక్రమంలో మంచిర్యాల కార్పోరేషన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఆడపడుచులు తదితరులు పాల్గొన్నారు..





# కేంద్ర ప్రభుత్వం ద్వారా వచ్చే పిఎంకిసాన్ నిధులు జమకాని రైతులకు ఈకేవైసి

ఆసిఫాబాద్, జనవరి 12 (ప్రజాజ్యోతి): రెబ్బెన మండలం గంగాపూర్ గ్రామ పంచాయతీలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యవసాయ అధికారి వెంకటి,రెబ్బెన ఏఓ దిలీప్ కుమార్,ఏఈఓ రాకేష్ రైతులకు కేంద్ర ప్రభుత్వం ద్వారా వచ్చే పిఎం కిసాన్ నిధులు జమకాని రైతులు ఈకేవైసి చేసుకోవడం జరిగిందని తెలిపారు.పట్టా పాస్ పుస్తకం వున్న ప్రతి ఒక్క రైతుకి రైతు గుర్తింపు కార్డు ఇవ్వాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు.ఈ యొక్క రైతు గుర్తింపు కార్డ్ ద్వారానే కేంద్రం అందించే అన్ని రకాల సబ్సిడీలు, పిఎంకిసాన్ నిధులు ఇవ్వడం జరుగుతుందని అధికారులు తెలిపారు.రైతు గుర్తింపు కార్డు ఉన్న రైతులకే ప్రభుత్వ పథకాలు అందుతాయన్నారు. ఇందుకుగాను గంగాపూర్ గ్రామ పంచాయతీలో రిజిస్ట్రేషన్ నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. రైతులు ఈనమోదు సద్వినియోగం చేసుకోవడం జరుగుతుందని వారు తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెంకటేశం చారి,తదితరులు పాల్గొన్నారు.

# అనాథ శవానికి అంత్యక్రియలు నిర్వహించి మానవత్వం చాటుకున్న ప్రవీణ్.

జన్నారం,జనవరి12(ప్రజాజ్యోతి) : జన్నారం మండలంలోని పూనకల్ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న గాంధీనగర్ కు చెందిన నారపాక శీను అనే అనాథ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మధ్యాహ్నం మృతి చెందాడు. అంత్యక్రియలకు ఎవరు ముందుకు రాకపోవడంతో ఈ విషయం తెలుసుకున్న పి.సి.ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, వార్డు మెంబర్ ముదుగు ప్రవీణ్ ముందుకు వచ్చి చనిపోయిన అనాథ శవానికి అంత్యక్రియలు నిర్వహించే మానవత్వాన్ని చాటుకున్నాడు. మానవత్వాన్ని చాటుకున్న ముదుగు ప్రవీణ్ ను పలువురు అభినందించారు.



# అధికార పార్టీలో..న్యాయవాది చేరిక!సామాన్య ప్రజానీకానికి సమన్యాయ ఉత్తేజం



**ఆసిఫాబాద్, జనవరి 12 (ప్రజాజ్యోతి):** గత నెలలో మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో అధికార కాంగ్రెస్ పార్టీలో చేరిన న్యాయవాది జావీద్ అలీ ఖాన్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మరింతగా సామాన్య ప్రజానీకానికి ఉత్తేజం, ప్రజల్లో ఆదరణ లభిస్తోంది.న్యాయవాది చేరికతో పార్టీ కార్యకర్తల్లో,నాయకుల్లో, సామాన్య జనుల్లో సరికొత్త నమ్మకాన్ని కలిగిస్తోందని పలువురు భావిస్తున్నారు .ప్రజల మనసులోని కోరికలను, ఇబ్బందులను అర్థం చేసుకుని వాటికి పరిష్కారాలు చూపే వ్యక్తినే ప్రజల నాయకుడు అంటారు.ఆయనే జావీద్ అలీ ఖాన్ ఆయన చేరికతో పార్టీ అధిష్టానం ఆయన నుంచి అభివృద్ధిని కోరుకుంటున్నట్లు తెలుస్తోంది. కర్తవ్యానికి నిబద్ధత కలిగిన నాయకత్వాన్ని చూపించే నాయకుడు.ప్రజల సేవకుడు పేదలకు ఇల్లు, బట్టలు, ప్రభుత్వ పథకాలను సామాజిక న్యాయం, విద్యను పంచే మనసైన నాయకుడు జావీద్ అలీ ఖాన్ నిరుపేద, మధ్యతరగతి ప్రజల కోసం నిలబడే నాయకుడు.. ప్రజల కోసం పని చేస్తున్నానని చెప్పుకోవడం కాదు, వారి కోరికలను నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని తాపత్రయం పడే నాయకుడు ప్రజలు ఇబ్బందుల్లో ఉంటే తక్షణమే అర్థం చేసుకుని సమాధానాలు ఇచ్చేవాడే నిజమైన నాయకుడు జావీద్ అలీ ఖాన్ సామాన్య మధ్యతరగతి ప్రజలు వారు సాధించలేనిది సాధించి చూపించడమే మనసున్న నాయకుడిలో ఉంటుంది. కరుణ, సానుభూతి, నిజాయితీ వంటి లక్షణాలను ఆయన సొంతం ఇవి ప్రజల మనసులను గెలిచి, నిజమైన మార్పును తీసుకురావడానికి సహాయపడతాయి ఆయన మాటలు ప్రజల కష్టనష్టాలు తెలుసుకుని నేనున్నానంటూ బరోసాన్ని కల్పించే మహా నాయకుడు కష్టాల్లో కూడా ప్రజలను నడిపిస్తాడు న్యాయవాది, నాయకుడు...ఒక న్యాయవాది నాయకుడు అవ్వడం అంటే సామాన్య మధ్యతరగతి చిన్నాచితకా ప్రజలకు సమన్యాయం ధరికి చేరినట్లే అనే దానికి సందేహం అక్కర్లేదని అతిశయోక్తి కాదు. న్యాయవాదులకు నిరంతరం చట్టంపై అవగాహన,సామాన్య ప్రజల సమస్యలపై అవగాహన ఉంటుంది. వాదనా సామర్థ్యం ఉండటం వల్ల వారు రాజకీయాల్లోకి వచ్చి విజయవంతమైన నాయకులుగా ఎదగడానికి అవకాశాలు లేకపోలేదు. న్యాయవాదులకు రాజ్యాంగం, చట్టాల గురించి లోతైన అవగాహన ఉంటుంద.ఇది సమాన హక్కులతో పాటుగా విధాన రూపకల్పనలో ఉపయోగపడుతుందని ప్రజలు భావిస్తున్నారు. కోర్టులో వివిధ వర్గాల ప్రజల సమస్యలను వినడం ద్వారా,వారికి న్యాయం చేయాలనే తపన ఎప్పుడు తమ హృదయాల్లో రగులుతునే ఉంటుంది. న్యాయం జరగాలని వారు చెయ్యని పూజలు ఉండవు.. ఈరోజుల్లో అయిన సొంతవారికోసం పూజలు చేసే వారు ఉన్నారో లేదో కానీ నా ప్రజలకు న్యాయం కావాలి నిరంతరం పూజించే ఏకైక కరుణ మయులు న్యాయవాదులు..అందుకే ప్రజలు కోసం రాజకీయాల్లోకి వస్తారు. కోర్టులో వాదించే నైపుణ్యాలు రాజకీయాల్లో ప్రజల సమస్యలను ప్రస్తావించడానికి, ప్రభుత్వంతో చర్చించడానికి సహాయపడతాయి.వారియొక్క సేవలు న్యాయవాద వృత్తిని కేవలం ఉపాధిగా కాకుండా ఒక బాధ్యతగా భావించి, పేదలకు సేవ చేయడం ద్వారా ప్రజల మన్ననను వారు ప్రతిరోజూ పొందుతూనే ఉంటారు. రాజకీయాల్లోకి వచ్చి ఎమ్మెల్యేగా, తదితర ప్రజల్లో గెలిచిన న్యాయవాది, నాయకుల చరిత్రలు లేకపోలేదు. ఎందరో న్యాయవాదులు తమ చట్టపరమైన నైపుణ్యాలు,సామాజిక బాధ్యతలతో నాయకులుగా ఎదిగి ప్రజలకు మరింత దగ్గరగా చేరువై ప్రజలకు సేవ చేసేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. నాయకులు చాలా మంది ఉంటారు.కానీ కొందరే నాయకులు ప్రజల హృదయాల్లో స్థిరస్థాయిగా నిలిచిపోతారు. పేదల కష్టనష్టాలను తెలుసుకుని నేనున్నానంటూ బరోసాన్ని న్యాయం అయ్యేంత వరకు రక్త సంబంధాలు రాని కఠినమైన రోజుల్లో న్యాయవాదులే నాయకులుగా తోడుంటారు.వారే న్యాయవాదినుంచి.. ప్రజా నాయకులు అయిన చరిత్ర తెలియనిది కాదు..న్యాయవాది నుంచి వచ్చిన నాయకులు ముఖ్యంగా బీద కుటుంబాల నుంచి వచ్చిన వాళ్లంటే వారికి ఎనలేని అభిమానం. ఉంటుంది. ఎక్కువగా అన్యాయానికి లోను అయ్యేది కటిక బీద వాళ్లేనని వారు న్యాయవాదిగా చదివి ఉంటారు. గ్రామాల్లో పేదరికాన్ని, ఒంటరి మహిళ ఆర్థిక స్థితిగతులు మారాలంటే న్యాయవాదులుగా అచ్చిన నాయకులు దానికి నిదర్శనం అని ఒకతకు చెప్పడంతో సందేహాలు అక్కర్లేదు అంటారు ప్రజలు..ప్రజల్లో,గ్రామాల్లో,పార్టీ అధిష్టానంలో సరికొత్త ముద్ర వెయ్యలని, ఆయన విజయాలను సొంతం చేసుకోవాలని బావిద్దాం!.అలాంటి గొప్ప న్యాయవాదుల, నాయకత్వాన్ని ఎంత వర్ణించిన తక్కువే.మరో సంచికలో మరిన్ని విషయాలతో మీ ప్రజాజ్యోతి పత్రికలో!.

# వివేకానందుని బోధనలు దేశంలోని యువతకు మార్గదర్శనం



**మంచిర్యాల, 12, జనవరి ( ప్రజా జ్యోతి):** వివేకానందుని బోధనలు దేశంలోని యువతకు మార్గదర్శనమని నాయకులు అన్నారు. వివేకానంద 163 వ జయంతిని పురస్కరించుకొని, మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డు అందుగల వివేకానందుని విగ్రహానికి భారతీయ జనతా పార్టీ నాయకులు తులా మధుసూదన్ రావు ఆధ్వర్యంలో సోమవారం వివిధ సంస్థల ప్రతినిధులు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు తులా మధుసూదన్ రావు మాట్లాడుతూ, , వారు చెప్పిన విషయాలను యువత స్వీకరించి ఆచరించినట్లయితే దేశము అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని అన్నారు. అందుకే వివేకానందుని పుట్టిన రోజున జాతీయ యువజన దినోత్సవం గా మనం ప్రకటించుకోవడం జరిగిందని, ఈ సందర్భంగా యువత అంతా కూడా, చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించుకోవడం కోసం పాటుపడాలని సూచించారు. యువతి, యువకులు వివేకానందుని రచనలు వారి సూక్తులను, వారి జీవిత చరిత్రను తెలుసుకున్నట్లయితే బాధ్యత గల పౌరులుగా తీర్చిదిద్దబడతారని, గొప్ప దేశభక్తులు అవుతారని అన్నారు. 1863 లో అమెరికా యందు చికాగో లో సర్వమత సమ్మేళనంలో హిందూ ధర్మంపై తను మాట్లాడిన ఉపన్యాసానికి ప్రపంచం మొత్తం కూడా వివేకానందుని ముందు మోకరిల్లిందని ఇంత గొప్ప నాయకుడు యుగానికి ఒక్కరే పుడతారన్నారు. కాబట్టి యువత తమ కోసమే ఏదైనా రోజు ఉన్నదేనంటే అది స్వామి వివేకానంద జయంతి రోజును ఘనంగా జరుపుకోవడమేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ములకల మల్లారెడ్డి, తులా మధుసూదన్ రావు, విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు వేముల రమేష్, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు బాపూజీ, తిరుపతి రెడ్డి, రాపోలు ప్రభాకర్ రావు, కుంట మల్లేష్, తిరుపతిరావు, ప్రభాకర్, ముక్తా వెంకటేష్, దాస్య నాయక్, వడ్డేపల్లి మనోహర్, ఏబీవీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వం ద్వారా వచ్చే పిఎంకిసాన్ నిధులు జమకాని రైతులకు ఈకేవైసి

**ఆసిఫాబాద్, జనవరి 12 (ప్రజాజ్యోతి):** రెబ్బెన మండలం గంగాపూర్ గ్రామ పంచాయతీలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యవసాయ అధికారి వెంకటి,రెబ్బెన ఏది దిలీప్ కుమార్,ఏఈఓ రాకేష్ రైతులకు కేంద్ర ప్రభుత్వం ద్వారా వచ్చే పిఎం కిసాన్ నిధులు జమకాని రైతులు ఈకేవైసి చేసుకోవడం జరిగిందని తెలిపారు.పట్టా పాస్ పుస్తకం వున్న ప్రతి ఒక్క రైతుకి రైతు గుర్తింపు కార్డు ఇవ్వాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు.ఈ యొక్క రైతు గుర్తింపు కార్డ్ ద్వారానే కేంద్రం అందించే అన్ని రకాల సబ్సిడీలు, పిఎంకిసాన్ నిధులు ఇవ్వడం జరుగుతుందని అధికారులు తెలిపారు.రైతు గుర్తింపు కార్డు ఉన్న రైతులకే ప్రభుత్వ పథకాలు అందుతాయన్నారు. ఇందుకుగాను గంగాపూర్ గ్రామ పంచాయతీలో రిజిస్ట్రేషన్ నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. రైతులు ఈనమోదు సద్వినియోగం చేసుకోవడం జరుగుతుందని వారు తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెంకటేశం చారి,తదితరులు పాల్గొన్నారు.

# మరచిన హామీలు!ప్రజలు చేరని సంక్షేమ ఫలాలు!

**మంచిర్యాలరూరల్ జనవరి12(ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి చేపట్టాడానికి ముందు ఇచ్చిన హామీలను సీఎం రేవంత్ ర సర్కార్ పూర్తిగా మరిచిపోయిందని, ప్రజలను మోసం చేస్తోందని కోటపల్లి మండల బీఆర్ఎస్ సోషల్ మీడియా విభాగం నాయకుడు బాపు నాయక్ విమర్శించారు.రైతులు,యువత,మహిళలు, వృద్ధుల జీవితాలతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటం ఆడుతోందని ఆరోపించారు.అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తవుతున్నా మహిళలకు ప్రతి నెల 2,500 ఇవ్వాలన్న హామీ ఇప్పటికీ అమలుకు నోచుకోలేదని తెలిపారు.అంతే కాకుండా ఆసరా పెన్షన్ల పెంపు, బకాయిల చెల్లింపులు,వృద్ధుల పెన్షన్లు విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ ఇతర హామీలు అమలు పరచడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు 420 హామీలతో మోసం చేస్తోందని ఆరోపించారు.ఇక రైతులకు రైతుబంధుకు నిధులు సమకూర్చడం కొంత జాప్యం,ప్రజలకు ఉపయోగం లేని ఫేక్ ప్రచారాల కోసం మాత్రం ఏకంగా రూ.3,000 కోట్లకు పైగా ఖర్చు చేస్తోందని ఆరోపించారు. ఇది పూర్తిగా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడమేనని మండిపడ్డారు.రైతులను ఆదుకోవడంలో,హామీల అమలులో విఫలమైన ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అసమర్థతకు నిదర్శనమని బాపు నాయక్ తెలిపారు.ప్రభుత్వం హామీలను అమలు చేసి ప్రజలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.



# స్వామి వివేకానంద జీవిత చరిత్రను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలి

రఘునాథ్ వెరబెల్లి,, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు



మంచిర్యాల, 12,జనవరి, (ప్రజా జ్యోతి): స్వామి వివేకానంద జీవిత చరిత్రను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి తెలిపారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా సోమవారం మంచిర్యాల పట్టణం కాలేజ్ రోడ్ స్వామి వివేకానంద విగ్రహానికి బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ, స్వామి వివేకానందను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలని వారి జీవిత చరిత్రను ప్రతి ఒక్కరు తెలుసుకొని వారి అడుగు జాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ప్రపంచ దేశాలు అన్ని తిరిగి భారత దేశ చరిత్రను చాటి చెప్పిన గొప్ప వ్యక్తి వివేకానంద అని తెలిపారు. ప్రతి ఒక్కరు వారి ఆశయాలకు అనుగుణంగా పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అమిరిశెట్టి రాజ్ కుమార్, బియ్యాల సతీష్ రావు, ఆకుల అశోక్ వర్ధన్, తుల ఆంజనేయులు, అవిడపు రాజబాబు, బుద్దారపు రాజమౌళి, బింగి సత్యనారాయణ, మెరెడికొండ శ్రీనివాస్, వెలుముల దుర్గా ప్రసాద్, కాశెట్టి నాగేశ్వర్ రావు, బూర్ల చిరంజీవి, బోయిని దేవేందర్, అరె సతీష్, మణికంఠ, తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు పురుగుల బియ్యం పెడుతున్న హెడ్మాస్టర్‌ను సస్పెండ్ చేయాలి

బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు అవిడపు ప్రణయ్

ఆసిఫాబాద్ టౌన్ జనవరి 12 ప్రజా జ్యోతి: కొమరం భీం, ఆసిఫాబాద్ జిల్లా -- రెబ్బెన మండలంలోని కొండపల్లి ఎంపీ యుపిఎస్ పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో పురుగులు కలిగిన బియ్యం వండుతూ విద్యార్థులకు అందిస్తున్న హెడ్మాస్టర్ మరియు వంట సిబ్బందిపై గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామస్తులు, బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు అవిడపు ప్రణయ్ తో కలిసి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్‌కి వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ, హెడ్మాస్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ, విద్యార్థులను కొడుతూ, నిబంధనలకు విరుద్ధంగా పురుగుల బియ్యం వాడుతూ ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామస్తులు కోరిన విధంగా, హెడ్మాస్టర్‌కి వెంటనే సస్పెన్షన్, వంట సిబ్బంది పై తగిన చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల భద్రతకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మరియు స్థానికులు కూడా పాల్గొన్నారు.



# ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతం చేయాలి



జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల,12,జనవరి ( ప్రజా జ్యోతి): మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డు లో నిర్మితమవు తున్న ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను వేగముంతం చేసి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం పనులను సోమవారం ఆకస్మికంగా సందర్శించి పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందుబాటులో ఉంచేందుకు ప్రభుత్వం ఆసుపత్రి నిర్మాణ పనులను చేపట్టిందని, ఈ క్రమంలో పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. 129.25 కోట్లతో ప్రభుత్వ ఆసుపత్రి, 23.75 కోట్లతో క్రిటికల్ కేర్ విభాగం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రజలకు వేగవంతమైన, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం కమిషనరేట్‌లో పేకాట, కోడిపందాలపై పటిష్ట నిఘా

కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



మంచిర్యాల, 12, జనవరి ( ప్రజా జ్యోతి ): రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల, పెద్దపల్లి జోన్‌లలో ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ పరిధుల్లో పేకాట, కోడిపందాలు, ఇతర చట్టవ్యతిరేకమని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటా మని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సోమవారం తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు కమిషనరేట్ వ్యాప్తంగా ప్రత్యేక నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఆకస్మిక వాహన తనిఖీలు, నాకాబందీలు నిర్వహించడంతో పాటు జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో గుర్తించిన కీలక ప్రదేశాలలో సమాచార వ్యవస్థను మరింత బలోపేతం చేసినట్లు తెలిపారు. అదేవిధంగా, కమిషనరేట్ సరిహద్దు జిల్లాలు, ఇతర రాష్ట్రాల్లోని పోలీస్ స్టేషన్‌లతో సమన్వయం ఏర్పాటుచేసి సంయుక్తంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

పేకాట,కోడిపందాలు లేదా ఇతర అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించి ఎలాంటి సమాచారం తెలిసినా వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100అబ్రీశ్రీ కు సమాచారం అందించాలని ప్రజలను ఆయన కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని పోలీస్ కమిషనర్ స్పష్టం చేశారు.

## విద్యుత్ వినియోగదారులకు ఉప ముఖ్యమంత్రి నూతన సంవత్సర , సంక్రాంతి శుభాకాంక్షల లేఖలు

జన్నారం,జనవరి12(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక , విద్యుత్ శాఖ మంత్రి వర్యులు శ్రీ భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు విద్యుత్ వినియోగదారులతో ప్రత్యక్ష సంబంధాలను బలోపేతం చేసేందుకు విద్యుత్ పంపిణీ సంస్థలు (ఊ౫జూవీం) ఒక వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టాయి. ఇందులో భాగంగా గృహ జ్యోతి లబ్దిదారులకు మరియు వ్యవసాయ విద్యుత్ వినియోగదారులకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు నూతన సంవత్సర, సంక్రాంతి శు భాకాంక్షల సందేశ లేఖలను అందజేస్తున్నట్లు సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ (రాజు) రాజన్న, ఏ.డి ప్రభాకర్, ఏఈ లచ్చయ్య లు తెలిపారు. వినియోగదారుడి పేరు, సర్వీస్ కనెక్షన్ నెంబర్‌తో వ్యక్తిగతంగా అడ్రస్ చేసిన ఈ లేఖలను విద్యుత్ శాఖ లైన్మెన్లు గంగన్న, తిరుపతి,శ్రీనివాస్ తదితరులు స్వయంగా వినియోగదారుల గృహాలను సందర్శించి అందజేశారు. ఈ కార్యక్రమం ద్వారా మండలంలోని గృహ జ్యోతి లబ్దిదారులు, వ్యవసాయ విద్యుత్ వినియోగదారులకు నేరుగా లేఖలను అందచేశారు. వినియోగదారులు మరియు అధికారుల మధ్య సత్సంబంధాలను మెరుగుపరచడం, భవిష్యత్తులో మరింత పారదర్శకమైన, వేగవంతమైన సేవలను అందించడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని ఎస్ఈ రాజన్న వివరించారు. తమ పేరుతో నేరుగా ఉప ముఖ్యమంత్రి నుండి శుభాకాంక్షల లేఖ అందడం పట్ల వినియోగదారులు హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమ పట్ల చూపిస్తున్న ఈ ప్రత్యేక చొరవ, ప్రజల సంక్షేమం పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనమని వారు పేర్కొంటున్నారు.



# మహిళలు అన్నిరంగ ల లో ముందుండాలి

**యువత గంజాయి డ్రగ్స్ కి దూరం ఉండాలి**

**సి ఐ టి యు జిల్లా కార్యదర్శి జే రాజేందర్**




**వాంకిడి,జనవరి 12(ప్రజాజ్యోతి )** డివైఎఫ్ఐ కెవిపిఎస్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీలు తిర్యాని మండలం ఉల్లిపిట్ట గ్రామం లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిఐటియు జిల్లా కార్యదర్శి జే రాజేందర్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందు మహిళలు వంటింట్లో పరిమితం కాకుండా అన్ని రంగాల్లో ముందుండాలని అన్నారు డివైఎఫ్ఐ ఉద్యోగం ఉపాధి విద్య వైద్యం పై పోరాటం చేస్తుందని అన్నారు రాష్ట్రంలోనే సంక్రాంతి పండుగనే పురస్కరించుకొని ప్రతి జిల్లాలో మరియు మండలాల్లో గ్రామాల్లో సంక్రాంతి క్రీడోత్సవాలు నిర్వహిస్తుందని అన్నారు యువత డ్రగ్స్ గంజాయి మత్తు పదార్థాలు లాంటి వాటికి దూరంగా ఉండాలని చదువు పై దృష్టిసారించాలని డ్రగ్స్ మత్తులో పడి తమ విలువైన భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని అన్నారు మహిళలు వంటింటికే పరిమితం కాకుండా ఉద్యోగం ఉపాధి రాజకీయం అన్ని రంగాలలో ముందుండాలని అన్నారు దేశంలో మహిళలపై జరుగుతున్న హత్యలను దౌర్జన్యాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అరికట్టాలని మహిళలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులుటికానంద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి యువతని మోసం చేసిందని అన్నారు కొమురం భీం జిల్లాలో నూతన పరిశ్రమల్లో ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ భృతి ఇస్తామని యూత్ డిక్లరేషన్ హామీలు పూర్తిగా మర్చిపోయిందని అన్నారు రాజీవ్ యువకిరణాల దరఖాస్తులకే పరిమితంఅయ్యాయని అన్నారు డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన. ముగ్గుల పోటీలు వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో వఃజ ఎంపీటీసీ కోవా పార్వతి గ్రామ పటేల్ ముక్కెరపోశ్యమల్లు డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు టికానందు కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి నితిన్ . డివైఎఫ్ఐ తిర్యాని మండల ఉపాధ్యక్షులు దీక్షిత్ డివైఎఫ్ఐ గ్రామ కమిటీ నాయకులు గణేష్ నితిన్ నిఖిత గాయత్రి గ్రామస్తులు కేశవ్. పాలక్ రావు దయానంద్ దాగం దేవాజి . లతబాయ్ భాగ్యలక్ష్మి సరిత అనిత సత్యమ్మ సునీత తదితరులు విద్యార్థులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# భద్రత, పటిష్టం చేయడంలో సీసీ కెమెరాలు కీలక పాత్ర:ఎస్పీ

**పోలీసులు మీకోసం కార్యక్రమం**

**కెరమెరి మండల కేంద్రంలో, అనర్ పల్లి గ్రామంలో సీసీ కెమెరాల ప్రారంభోత్సవం**

**ద్విచక్ర వాహనాల 50 హెల్మెట్లు, యువత కు వాలీబాల్ కిట్ పంపిణీ**

**హాజరైన జిల్లా ఎస్పీ: నితిక పంత్**



**ఆసిఫాబాద్, జనవరి 12 (ప్రజాజ్యోతి):** పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సిసి కెమెరాలను జిల్లా ఎస్పీ నితిక పంత్, ఎఎస్పీ చిత్తరంజన్ తో కలిసి కెరమెరి పోలీస్ స్టేషన్ నుండి ప్రారంభించారు.ఈ సిసి కెమెరాలు కెరమెరి మండల కేంద్రం, మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతలపై నిఘా పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు.అనంతరం అనర్ పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ప్రారంభోత్సవం చేశారు. ప్రజలకు 50 ద్విచక్ర వాహనాల హెల్మెట్లు, యువత కు వాలీబాల్ కిట్ అందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. గ్రామాల్లో భద్రతను మరింత పటిష్టం చేయడంలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. నేరాలను నివారించడంలో, అనుమానాస్పద వ్యక్తులను గుర్తించడంలో సీసీ కెమెరాలు ఎంతో సహాయపడతాయని పేర్కొన్నారు. ప్రజల సహకారంతో గ్రామాలను నేరరహితంగా మార్చవచ్చుని, వ్యాపారస్తులు, గ్రామస్తులు వారి వారి గ్రామాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. అలాగే, రోడ్డు ప్రమాదాల నివారణకు హెల్మెట్ వినియోగం తప్పనిసరిగా మారాలని జిల్లా ఎస్పీ సూచించారు.ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని, ప్రాణ రక్షణకు అత్యంత అవసరమని వివరించారు. చిన్న నిర్లక్ష్యం ప్రాణాంతకంగా మారే ప్రమాదం ఉందని, హెల్మెట్ వలన అనేక మంది ప్రాణాలు రక్షించబడుతున్నాయని తెలిపారు. ప్రజలు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, వేగ నియంత్రణ పాటించాలని ఎస్పీ సూచించారు. యువత క్రీడల్లో ముందుండాలని, పట్టుదల కృషి ఉంటే ఏదైనా సాధించవచ్చని అన్నారు. పోలీస్ శాఖ ప్రజల భద్రత కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని అన్నారు.వాంకిడి సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, కెరమెరి ఎస్సై మధుకర్, స్థానిక ప్రజాప్రతినిధులు, పోలీస్ సిబ్బంది, యువత మరియు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరాంపూర్ ప్రగతి స్టేడియంలో జనసేవ దళ్ శిక్షణ శిబిరం



**మంచిర్యాల, 12, జనవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ప్రగతి స్టేడియంలో జనసేవ దళ్ శిక్షణ శిబిరాన్ని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేని శంకర్ ముఖ్య అతిథులు గా పాల్గొని సోమవారం ప్రారంభించారు . ఈ కార్యక్రమంలో జనసేవ దళ్ శిక్షణ మాస్టర్ రాష్ట్ర నాయకులు గోష్మమోహన్ ,మంచిర్యాల జిల్లా కార్యవర్గ సభ్యులు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు సాలిగామ సంతోష్ తదితరులు పాల్గొన్నారు .





## చిన్నారికి రక్తదానం చేసిన కాంగ్రెస్ యువ నాయకుడు, ఐ ఎన్ టి యు సి శ్రీరాంపూర్ బ్రాంచ్ ఏరియా సెక్రటరీ చీటీ చందు

**మంచిర్యాల, 12, జనవరి ( ప్రజా జ్యోతి ):** వివరాల్లోకి వెళితే అనారోగ్య రీత్యా మహారాష్ట్ర సిరివంచ గ్రామానికి చెందిన చిన్నారి లయ అనారోగ్యంతో బాధపడుతూ మంచిర్యాల మాతా శిశు హాస్పిటల్ లో అడ్మిట్ అయింది. అక్కడున్న హాస్పిటల్ సిబ్బంది పాపకి అత్యవసరంగా బ్లడ్ ఏం ఎక్కించాల్సిందిగా కోరారు. నిరుపేద కుటుంబంలో ఉన్నవారు బ్లడ్ కోసం వెతుకుతుండగా మంచిర్యాల గవర్నమెంట్ హాస్పిటల్ కి రావడం జరిగింది. అక్కడ కూడా బ్లడ్ లేకపోవడంతో చుట్టుపక్కల వారిని అడగడం జరిగింది. బ్లడ్ కొనలేని స్థితిలో వారు ఎవరిని కలవాలో ఏం చేయాలో తెలియక సతమతమాయ్యారు.. అక్కడే ఉన్న చీటి చందు వారిని పిలిచి వివరాలు అడిగి తెలుసుకున్నారు.. మా పాపకి బాలేదు ఏం బ్లడ్ కావాలి అని తెలిపారు. సేమ్ బ్లడ్ గ్రూప్ కావడంతో ఆ చిన్నారికి చీటి చందు తన బ్లడ్ ను డొనేట్ చేశారు. బ్లడ్ ఇచ్చాక పాప ఆరోగ్య స్థితిని తెలుసుకొని వారికి ధైర్యం కూడా చెప్పారు. మెరుగైన వైద్యం అందించాలని అక్కడున్న డాక్టర్లను అయన కోరారు.. ప్రస్తుతం పాప ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు.

# "ప్రజాజ్యోతి " క్యాలెండర్ ఆవిష్కరించిన డిసిపి



**మంచిర్యాలరూరల్ జనవరి12(ప్రజా జ్యోతి):** మంచిర్యాల డిసిపి ఎగ్గడి భాస్కర్ ఆధ్వర్యంలో ప్రజాజ్యోతి పత్రిక -2026 నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ "ప్రజాజ్యోతి "పత్రిక వాస్తవలను ప్రజలకు చేరావేయడంలో ముందుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లాప్రతినిధి సలాముద్దీన్ తో పాటుగా పలు మండలాల రిపోర్టర్లు పాల్గొన్నారు.

## "ప్రజాజ్యోతి " క్యాలెండర్-2026 ఆవిష్కరణ

**మంచిర్యాలరూరల్ జనవరి12(ప్రజా జ్యోతి):** మంచిర్యాల పౌరసంబంధాల శాఖ అధికారి జి. కృష్ణమూర్తి చేతుల మీదుగా " ప్రజాజ్యోతి "పత్రిక -2026 నూతన క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ "ప్రజాజ్యోతి "పత్రిక ప్రజల సమస్యల పరిష్కార దిశగా పలు వార్తలు సేకరించి ప్రచురిస్తూ ముందుకు సాగాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో జిల్లాప్రతినిధి సలాముద్దీన్ తో పాటుగా పలు మండలాల రిపోర్టర్లు పాల్గొన్నారు.



# బీసీ ఉద్యమ అగ్ర శ్రేణి నాయకులు ఆమరణ నిరాహార దీక్ష



**జన్నారం,జనవరి12(ప్రజాజ్యోతి) :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనకై బీసీ ఉద్యమ అగ్రశ్రేణి నాయకులు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టాలని బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కో కన్వీనర్ కడార్ల నరసయ్య అన్నారు.సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనకై మాజీ సీఎం కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించాడని కావున బిసి కులాలు ఉద్యమ అగ్ర నాయకులు కూడా ఆమరణ నిరాహార దీక్షలు చేపట్టి బీసీ రిజర్వేషన్లు సాధించాలని కోరారు. మన తెలంగాణ రాష్ట్రంలో బీజీ సమస్యలపై గత 50 సంవత్సరాలుగా పోరాటం చేస్తున్న రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య బీసీ రిజర్వేషన్లు సాధించడానికి ఆమరణ నిరాహార దీక్షలు చేపట్టి అటు కేంద్ర ప్రభుత్వాన్ని ఇటు రాష్ట్ర ప్రభుత్వాన్ని గడగడ లాగించి బీసీ రిజర్వేషన్ల సాధనకై కృషి చేయాలని కోరారు.వారు ఒకవేళ ఆమరణ నిరాహారదీక్ష చేపడితే వారితో పాటు మేము కూడ ఆ దీక్షలో పాల్గొంటామని అన్నారు. బీసీ రిజర్వేషన్ల సాధనకు ఇది ఒకటే సరైన మార్గం అని కావున బిసి కులాల అగ్రశ్రేణి నాయకులు ఆమరణ నిరాహార దీక్షలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీ సీ కులాల ఉద్యమ పోరాట సంఘం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ కోడూరి చంద్రయ్య, జన్నారం మండల బీసీ సంఘం అధ్యక్షుడు గూడ అశోక్, వడ్డెర సంఘం పొనకల్ పట్టణ అధ్యక్షుడు కుంట మహేష్, వడ్డెర సంఘం నాయకుడు కుంట సాలయ్య, విశ్వ బ్రాహ్మణ సంఘం నాయకులు కంచి నరసయ్య , కట్ట వెంకటేశ్వర్లు, శ్రీరాముల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. బీసి కులాల ఉద్యమ పోరాట సంఘం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కో కన్వీనర్ కడార్ల నరసయ్య గారు మాట్లాడుతూ కే సీ ఆర్ గారు ఆమరణ నిరాహారదీక్ష తొమ్మిది రోజులు చేపట్టి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించారు. మన తెలంగాణ రాష్ట్రంలోని బీ సీ కులాల ఉద్యమ అగ్ర నాయకులు కూడా ఆమరణ నిరాహారదీక్షలు చేపట్టి బీ సీ రిజర్వేషన్ లు సాధించాలనీ అన్నారు. మన తెలంగాణ రాష్ట్రంలో బీసీ సమస్యలపై గత 50 సంవత్సరాలుగా పోరాటం చేస్తున్న ఆర్ కృష్ణయ్య రాజ్యసభ సభ్యులు గారు బిసి రిజర్వేషన్లు సాధించడానికి ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి అటు కేంద్ర ప్రభుత్వాన్ని ఇటు రాష్ట్ర ప్రభుత్వాన్ని గడగడ లాడించి బిసి రిజర్వేషన్లు సాధించ ప్రయత్నించాలని కోరినారు. బీసీ ఉద్యమం ఇంత తీవ్రంగా జరుగుతున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఏదో కొంత ప్రయత్నం చేస్తున్నట్టుగా గత రెండు సంవత్సరాలుగా బీసీ కులాల వారిని నాన్చివేత ధోరణి అవలంబించి చివరికి గ్రామపంచాయతీ ఎన్నికలలో రిజర్వేషన్లు కనీసం 23% కూడా లేకుండా కేవలం 17 శాతం రిజర్వేషన్లతో ఎన్నికలు నిర్వహించినారు అంటే బీసీ ఉద్యమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒంటెద్దు పోకడలతో ఎన్నికలు నిర్వహించడం జరిగింది. భయభక్తులు లేకుండా బీసీ సమాజాన్ని ఎదగకుండా రాజకీయంగా అవకాశాలు దక్కకుండా చూడాలని కాంగ్రెస్ అధిష్టానం అణచివేత ధోరణి అవలంబిస్తున్నారు. కామారెడ్డి డిక్లరేషన్ లో 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు కల్పిస్తామని ప్రకటించినా జాతీయ అధినాయకత్వం ఆ హామీని తుంగలో తొక్కి చివరికి కనీసం రిజర్వేషన్లు అమలు చేయకుండా అణచివేసినారంటే ! వాళ్ళ ధోరణి ఎంత నిర్బంధంగా కొనసాగిస్తున్నారో చూడవచ్చు ఇప్పుడు సడన్ గా మునిసిపల్ మరియు మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు నిర్వహించడానికి సిద్ధపడినారు అసలు బీసీ రిజర్వేషన్ల ఉద్యమం సరైన తరహాలో జరిగినట్లయితే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు కాంగ్రెస్ అధినాయకత్వం ఈ విధంగా దుందుడుకు చర్య చేపట్టే వారు కారు. రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల సాధనకై ఒకవైపు బిజెపి పార్టీ అనుకూలురుగా ఆర్ కృష్ణయ్య గారు మరోవైపు కాంగ్రెస్ పార్టీ అనుకూలురుగా జాజుల శ్రీనివాస్ గౌడ్ గారు తటస్థంగా మాజీ ఐఏ స్ అధికారి చిరంజీవులు గారు మరోవైపు దాసు సురేష్ గారు ఈ విధంగా నలుగురు నాలుగు సంఘాలుగా విభాగాలుగా ఏర్పడి బలమైన బిసి రిజర్వేషన్ల సాధన ఉద్యమం కొనసాగించకపోవడం వలన అటు కేంద్ర ప్రభుత్వం బిజెపి పార్టీ అధినాయకులు ఇటు రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నాయకులు బిసి ఉద్యమాన్ని చిన్నచూపు చూస్తూ వస్తున్నారు కాబట్టి బీసీ రిజర్వేషన్ల సాధనలో చివరి ఘట్టంగా అగ్రశ్రేణి బీసి ఉద్యమ నాయకులు ఆర్ కృష్ణయ్య గారు అమరణ నిరాహార దీక్ష చేపట్టి దేశంలో మరియు తెలంగాణ రాష్ట్రంలో బీసీ ఉద్యమ తీవ్రతను పెంచడం అసలైన నిర్ణయం కాగలదు ఈ విధంగా బిసి రిజర్వేషన్ల సాధన ఉద్యమం కొనసాగిస్తున్న అగ్రశ్రేణి బిసి ఉద్యమ నాయకులు ఒకటిగా ఏకమై బీ సీ ఉద్యమాన్ని మరింత పకడ్బందీగా చేపట్టాలని ఈ సందర్భంగా కోరుతున్నాము.

## మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలి

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు**




**కొమురం భీం జిల్లా ప్రతినిధి జనవరి 12 ప్రజా జ్యోతి :** మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు హైదరాబాద్ నుండి మున్సిపల్ శాఖ కార్యదర్శి టి.కె. శ్రీదేవి తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లతో మున్సిపల్ ఎన్నికల నిర్వహణ, ఫోటో ఓటరు జాబితా ప్రకటన, పోలింగ్ కేంద్రాల జాబితా ప్రకటన అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల నిర్వహణ కొరకు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ నెల 12వ తేదీన ఫోటో ఓటరు తుది జాబితా ప్రకటన, ఈ నెల 13న పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితా ప్రకటించడం, ఈ నెల 16న పోలింగ్ కేంద్రాల తుది జాబితా ప్రకటించడం, ఎన్నికల నిర్వహణలో భాగంగా బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్ ప్రింటింగ్ కొరకు ప్రింటింగ్ ప్రెస్ లను గుర్తించడం వంటి పనులు పూర్తి చేయాలని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాచరణ జారీ చేసే లోగా ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండాలని తెలిపారు జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా ఎన్నికల అధికారి కొమరం భీమ్ కలెక్టర్ వెంకటేష్ ధోత్రే హాజరయ్యారు సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొమరం భీమ్ జిల్లాలోని ఆసిఫాబాద్ మున్సిపాలిటీలో 20 వార్డులు, కాగజ్ నగర్ మున్సిపాలిటీలో 30 వార్డులలో ఎన్నికల నిర్వహణకు పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు.



## మాజీ జిల్లా అధ్యక్షుడికి నూతన సంవత్సరం, సంక్రాంతి సన్మానం

**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 12 ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మేజర్ గ్రామ పంచాయతీ నూతనంగా ఎ"న్నికైన వార్డు సభ్యులు మాజీ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు విశ్వప్రసాద్ రావును మర్యాదపూర్వకంగా కలిశారు. వారు నూతన సంవత్సరం మరియు సంక్రాంతి భాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఆయనను ఘనంగా సన్మా"ంచగా, పంచాయతీ, పార్టీ నాయక"ల మధ్య సానుకూల సమావేశం కూడా జరిగింది.

## రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నది

**మంచిర్యాల, 12, జనవరి ( ప్రజా జ్యోతి ):** రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధి కి పెద్దపీట వేస్తుందని ,విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయిలో రాణించాలని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ ఆకాంక్షించారు. మంచిర్యాల జిల్లా లోని చెన్నూర్ మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన ప్రభుత్వ వెనుకబడిన తరగతుల కళాశాల బాలికల వసతి గృహ భవనాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి భాగ్యవతి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు, త్రాగునీరు, విద్యుత్, విద్యార్థినీ విద్యార్థులకు వేరువేరుగా మూత్రశాలలు, ప్రహరీ గోడ, అదనపు గదుల నిర్మాణం ఇతర అభివృద్ధి పనులు చేపట్టి విద్యార్థుల ఆరోగ్య దృష్ట్యా పోషక విలువలతో కూడిన మెనూ అమలు చేస్తుందని, నిష్ణాతులైన ఉపాధ్యాయులను నియమించి నాణ్యమైన విద్యా బోధన అందిస్తుందన్నారు. అనంతరం కోటపల్లి మండలం కొల్లూరు గ్రామంలో ఏర్పాటు చేసిన ఇసుక రీచ్ ను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మైనింగ్ ఎ.డి. జగన్మోహన్ రావు, కోటపల్లి మండల తహసిల్దార్ రాఘువేంద్ర, మండల పరిషత్ అభివృద్ధి అధికారి నాగేశ్వర్ రెడ్డి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ఇసుక అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఈ క్రమంలో ఆన్ లైన్ లో మన ఇసుక వాహనం వెబ్ సైట్ ద్వారా ఇసుకను బుక్ చేసుకున్న వినియోగదారులకు తక్కువ ధరకు అధికారికంగా ఇసుకను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఇసుక అక్రమ రవాణాతో ప్రభుత్వానికి పన్ను నష్టం జరుగుతుందని, సరైన విధంగా ఇసుకను అందించి ప్రభుత్వం పొందే పన్ను ద్వారా మరింత మంది అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించే అవకాశం ఉంటుందన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇసుక రీచ్ లలో జిపిఎస్, డ్రోన్, సాటిలైట్ల ద్వారా ఇసుక త్రవ్వకాలు, రవాణా వ్యవస్థను పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు.





## బూత్ నిర్మాణ అభియాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

మంచిర్యాల, 12, జనవరి ( ప్రజా జ్యోతి ): మంచిర్యాల జిల్లా బూత్ నిర్మాణ అభియాన్ కార్యక్రమశే జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ అధ్యక్షతన సోమవారం నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర నాయకులు చాడ శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ ఎర్రబెల్లి లు హాజరై మార్గదర్శనం చేశారు . ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ, రానున్న రోజుల్లో ప్రతి బూత్ లో11 మంది కార్యకర్తలతో బూతు నిర్మాణం జరగాలని ప్రతి బూతులో వన్ కీ బాత్ ఇంచార్జ్ 2 కన్నా ప్రముఖులను నియమించి రానున్న ఎన్నికలకు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వరరావు, కృష్ణమూర్తి ,కార్యక్రమం కన్వీనర్ కోకన్వీనర్లు మాచర్ల సంతోష్ ,దేవర్నిన సంజీవరావు, జిల్లా పదాధికారులు, మండల అధ్యక్షులు, భూత అభియాన్ కన్వీన,ర్ కోకన్వీనర్లు పాల్గొన్నారు.

## వినాయక స్కానింగ్ సెంటర్ ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ



మంచిర్యాలరూరల్ జనవరి12(ప్రజా జ్యోతి): మంచిర్యాల పట్టణంలోని వినాయక స్కానింగ్ సెంటర్ నిర్వాహకురాలు డా.ఎస్.శ్రీప్రియ చేతుల మీదుగా " ప్రజాజ్యోతి "పత్రిక -2026 నూతన క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా వైద్యురాలు మాట్లాడుతూ "ప్రజాజ్యోతి "పత్రిక ప్రజా సమస్యల పై పలు కథనాలు ప్రచురిస్తూ ప్రజల పక్షాన నిలుస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లాప్రతినిధి సలాముద్దీన్ తో పాటుగా పలు మండలాల రిపోర్టర్లు ఉప్పులేటి రవి,మోతె సాయి బాబా తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసేవకుడు,రక్తదాత,బ్లడ్ డొనేర్ ఆర్గనైజర్,మోటివేటర్ కు అవార్డు

ఆసిఫాబాద్, జనవరి 12 (ప్రజాజ్యోతి): కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా నుండి ప్రజాసేవకుడు,రక్తదాత,బ్లడ్ డొనేర్ ఆర్గనైజర్,మోటివేటర్ మాడిశెట్టి ప్రశాంత్ కు ఐవిఎఫ్ జాతీయ సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్,తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త చేతుల మీదుగా అవార్డును అందుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. కామారెడ్డి రక్తదాతల సమూహం, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉత్తమ రక్తదాత మరియు ఉత్తమ రక్తదాత మోటివేటర్ జాతీయ పురస్కారాల కార్యక్రమంను కామారెడ్డి జిల్లా కేంద్రం లక్ష్మీ దేవి గార్డెన్ లో నిర్వహించారు. రక్తదాతల సమూహం మరియు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో కార్యక్రమంలో ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు,కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్,గౌరవ అధ్యక్షులు డాక్టర్ వేద ప్రకాష్ లు మరియు రక్తదాతలు తదితరులు పాల్గొన్నారు.

## యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసేలా జిల్లా కలెక్టర్లు పర్యవేక్షించాలి

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళికా శాఖ మంత్రి మల్లు బట్టి విక్రమార్క



కొమరం భీం జిల్లా ప్రతినిధి జనవరి 12 ప్రజా జ్యోతి: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణ పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ త్వరగా పూర్తి చేసే విధంగా జిల్లాల కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళికా శాఖ మంత్రి మల్లు బట్టి విక్రమార్క అన్నారు హైదరాబాద్ నుండి రాష్ట్ర షెడ్యూల్డ్ కులముల సంక్షేమ శాఖ మంత్రి అట్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఆర్థిక శాఖ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, టి జి ఈ డబ్ల్యు ఐ డి సి ఎం.డి. గణపతి రెడ్డి లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణాలపై పర్యవేక్షణ, స్థలాల ఎంపిక, అప్పగింత, పనులు దక్కించుకున్న ఏజెన్సీ లతో ఒప్పందాల ప్రక్రియ పూర్తిచేసి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవడం, పనుల పర్యవేక్షణ వంటి అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణ పనులను వేగవంతం చేసి వచ్చే విద్యా సంవత్సరానికి అందుబాటులోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. షెడ్యూల్ కులములు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు, మైనారిటీ విద్యార్థుల సంక్షేమం, ఉన్నతి, సాంకేతికత కోటి రంగాలలో రాణించే విధంగా విద్యాసంస్థల ఏర్పాటులో భాగంగా ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు నెలకొల్పేందుకు కృషి చేస్తుందని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు, సంక్షేమం కొరకు ప్రభుత్వం పని చేస్తుందని, విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి కొమరం భీమ్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే హాజరయ్యారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆసిఫాబాద్ నియోజకవర్గానికి 200 కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణానికి 25 ఎకరాల స్థలాన్ని వాంకిడి మండలంలో గుర్తించడం జరిగిందని, త్వరలో పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు

## మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలి

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు



మంచిర్యాల, 12, జనవరి ( ప్రజా జ్యోతి ): రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. హైదరాబాద్ నుంచి మున్సిపల్ శాఖ కార్యదర్శి శ్రీదేవి తో కలిసి సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు - కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లతో ఫోటో ఓటరు జాబితా ప్రకటన, పోలింగ్ కేంద్రాల జాబితా ప్రకటన, మున్సిపల్ ఎన్నికల నిర్వహణ అంశాలపై సమీక్ష సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికల నిర్వహణ కొరకు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ నెల 12వ తేదీన ఫోటో ఓటరు తుది జాబితా ప్రకటించడం జరుగుతుందని, ఈ నెల 13న పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితా ప్రకటన అనంతరం పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై అభ్యంతరాలు, ఫిర్యాదులను స్వీకరించి పరిశీలన, పరిష్కారం పిమ్మట ఈ నెల 16న పోలింగ్ కేంద్రాల తుది జాబితా ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్ ప్రమరణ కొరకు ప్రింటింగ్ ప్రెస్ లను గుర్తించడం వంటి పనులు పూర్తి చేయాలని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాచరణ జారీ లోగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలన్నారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జిల్లాలోని మున్సిపల్ కార్పొరేషన్ తో పాటు మున్సిపాలిటీలలో ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికల నిర్వహణకు పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. తుది ఓటరు జాబితా ప్రకటన, ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితా, తుది పోలింగ్ కేంద్రాల జాబితాను ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ప్రకటించి, ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని, ఎన్నికల నిర్వహణ కొరకు నోడల్ అధికారులు, జోనల్ అధికారులు, ఫ్లయింగ్, స్టాటిస్టిక్ సర్వేయలెన్స్ బృందాలు, సెక్టోరియల్ అధికారులు, నామినేషన్ స్వీకరణ కేంద్రాలు, ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటుకు అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## జంగుబాయి దీక్ష దారులకు అన్నదానం చేసిన సర్పంచ్.....



చింతలమానేపల్లి:జనవరి 12,(ప్రజాజ్యోతి, ): కౌటాల మండలంలోని వీర్దండి గ్రామంలో ఆదివాసీల ఆరాధ్య దైవమైన జంగుబాయిని ఆది వాసీలు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారు. జంగోలింగో మాల ధారణ గావించిన ఆదివాసీలు కఠిన నియమ నిష్ఠలతో ఉపవాసాలు చేస్తూ ప్రతిరోజూ ప్రత్యేక భజనలు, పూజా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. గ్రామంలోని ఆదివాసీలు సంప్రదాయ బద్ధమైన పవిత్ర ఆచారాలను పాటిస్తూ, ఆధ్యాత్మిక వాతావరణంలో జంగోలింగో దేవతలను ప్రార్థిస్తున్నారు. దీక్ష కాలంలో శుద్ధి, నియమం, ఉపవాసాలతో కూడిన ఈ పూజలు గ్రామంలో భక్తి వాతావరణాన్ని నెలకొల్పాయి. ఈ సందర్భంగా సోమవారం భక్తులకు గ్రామ సర్పంచ్ వనిత బండు పర్చాకే అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో తదితర ఆదివాసీలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సింగరేణి భవిష్యత్తు, కార్మిక సమస్యలపై తెలంగాణ రాష్ట్ర మంత్రుల సమక్షంలో ఐఎన్‌టీయూసీ నాయకులతో నేడు రివ్యూ సమావేశం

**ఐఎన్‌టీయూసీ సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు, జెట్టి శంకర్రావు**



**మంచిర్యాల, 12, జనవరి ( ప్రజా జ్యోతి ):** సింగరేణి భవిష్యత్తు, కార్మిక సమస్యలపై తెలంగాణ రాష్ట్ర మంత్రుల సమక్షంలో ఐఎన్‌టీయూసీ నాయకులతో నేడు ( 13 న) రివ్యూ సమావేశం జరుగనుందని ఐఎన్‌టీయూసీ సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు సోమవారం తెలిపారు . ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్, తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ బి. జనక్ ప్రసాద్ సారథ్యంలో, ఐఎన్‌టీయూసీ కేంద్ర సీనియర్ నాయకుల కార్యాచరణలో భాగంగా, కోల్ బెల్ట్‌కు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులతో కలిసి సింగరేణి కార్మికుల దీర్ఘకాలిక అపరిష్కృత సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లు , సంబంధిత మంత్రులు, అధికారులతో , హైదరాబాద్ సచివాలయం లో సింగరేణి పై రివ్యూ సమావేశం జరుగుతుందని తెలిపారు .ఈ సమావేశం ప్రధాన డిమాండ్లపై చర్చ జరుగుతుందని వాటిలో సింగరేణికి పూర్తి స్థాయిలో చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గారిని నియమించాలని, సింగరేణి అధికారులకు పీఆర్పీని వెంటనే చెల్లించాలని, మణుగూరు డీప్ మోస్ట్ ఎక్స్‌టెన్షన్ ఓపెన్‌కాస్ట్, కోయగూడెం తదితర తెలంగాణ ప్రాంత బొగ్గు గనుల ప్రాజెక్టులను సింగరేణికి బేషరతుగా కేటాయించాలని, సింగరేణి కార్మికుల చిరకాల స్వప్నమైన సొంతింటి పథకంతో పాటు రూ.25 లక్షల వడ్డీలేని రుణం వెంటనే అమలు చేయాలన్నవి ఉన్నాయన్నారు .అలాగే కార్మికులు చెల్లిస్తున్న ఆదాయపన్నును కోల్ ఇండియా సంస్థలో అమలులో ఉన్న విధానాన్ని అనుసరించి తిరిగి చెల్లించాలని, మారు పేర్ల సమస్యను వెంటనే పరిష్కరించాలని, ప్రతి నెల కార్పొరేట్ మెడికల్ బోర్డు నిర్వహించి 95% మెడికల్ ఇన్వాల్యుయేషన్ చేయాలని, మూడు రీజియన్లలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ ఏర్పాటు చేయాలని, హైదరాబాద్‌లో వెంటనే సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు చేసి వైద్య సౌకర్యాలను మెరుగుపరచాలని, కొత్త గనుల ఏర్పాటుతో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, కార్మికుల డ్రెస్ కోడ్ విధానంలో నగదు చెల్లింపు విధానం అమలు చేయాలన్నారు .మైనింగ్, టెక్నికల్, ఈపీ ఆపరేటర్స్, మెడికల్, ఇతర విభాగాల ఉద్యోగుల ప్రమోషన్ పాలసీని పునఃపరిశీలించి న్యాయం చేయాలని, సింగరేణిలో పనిచేస్తున్న సుమారు 35 వేల కాంట్రాక్టు కార్మికులకు మెరుగైన వేతనాలు చెల్లించి, వారికి విద్య, వైద్యం, గృహ సౌకర్యాలు కల్పించాలని, సిపిఆర్ఎంఎస్ వైద్య కార్డు పరిమితిని 8 లక్షల నుంచి 15 లక్షలకు పెంచి, రిటైర్డ్ కార్మికులకు న్యాయం చేయాలని అన్నారు .ఈ సమస్యలతో పాటు సింగరేణి భవిష్యత్తు పరిరక్షణ, అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర మంత్రివర్గ సభ్యులతో, ప్రభుత్వ అధికారులతో, సింగరేణి చైర్మన్ మరియు డైరెక్టర్లతో పూర్తిస్థాయిలో చర్చించి సమస్యల పరిష్కారానికి ఐఎన్‌టీయూసీ ఎల్లవేళలా కృషి చేస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ సీనియర్ నాయకులు ఎస్. నరసింహారెడ్డి, ధర్మపురి, త్యాగరాజన్, కాంపెల్లి సమ్మయ్య, జెట్టి శంకర్రావు లు పాల్గొంటున్నారు.

# హరితహారం మొక్కలు పెంచిన డబ్బులు చెల్లించని మున్సిపల్ అధికారులు

**మంచిర్యాల, 12, జనవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల మున్సిపాలిటీ పరిధిలో హరితహారం నర్సరీ ద్వారా 12 ఎస్.హెచ్.జి మహిళా గ్రూప్ సభ్యుల నుంచి మొక్కలు పెంచారని పెంచిన మొక్కలు మున్సిపల్ అధికారులు తీసుకున్నారని హరితహారం మొక్కలు పెంచిన డబ్బులను మున్సిపల్ అధికారులు చెల్లించలేదని సీఐటీయు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ తెలిపారు . ప్రజావాణిలో సోమవారం సబ్ కలెక్టర్ కు సీఐటీయు తరపున వినతి పత్రం ఇచ్చారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2018-19, 2019-20 సంవత్సరాలలో పెంచిన మొక్కలు తీసుకున్న అధికారులు సుమారు 5 లక్షల రూపాయలు ఎస్.హెచ్.జి మహిళా గ్రూప్ సభ్యులకు చెల్లించలేదని, పెంచిన మొక్కలకు సంబంధించి డబ్బులు మొత్తం ఎస్. హెచ్.జి మహిళా సంఘ సభ్యులకు ఇచ్చినట్లు అధికారులు తెలియజేశారని,విషయమై 16,జూన్ ,2025 అలాగే 24, అక్టోబర్, 2025న మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కు 28,ఏప్రిల, 2025 న జిల్లా కలెక్టర్‌కు ప్రజావాణిలో ఫిర్యాదు చేసినప్పటికి నేటికీ అధికారులు సమస్యలు పరిష్కరం చేయలేదన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి హరితహారం డబ్బులు ఏమయ్యాయో వీటిపైనా సమగ్ర విచారణ జరిపి బాధ్యులచర్యలు చేపట్టలని కోరారు. ఆ డబ్బులను మహిళా సంఘ సభ్యులకు ఇప్పించాలని సిఐటీయుగా డిమాండ్ చేస్తున్నామన్నారు. ఎస్.హెచ్.జి మహిళ సంఘ సభ్యులు దాసరి రాజేశ్వరి, భాగ్యలక్ష్మి, సీఐటీయు నాయకులు చిందం వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.





# జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించకపోతే సమ్మె:

**సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాజేందర్**

**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 12 ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్ మున్సిపాలిటీలో జీవో నెంబర్ 60 ప్రకారం కార్మికులకు వేతనాలు చెల్లించకపోతే ఎప్పుడైనా విధులు బహిష్కరించి సమ్మెలోకి వెళ్తామని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాజేందర్ హెచ్చరించారు. ఈ మేరకు 12-01-2026న జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆసిఫాబాద్ మేజర్ పంచాయతీ నుండి మున్సిపాలిటీగా ఏర్పడి దాదాపు 23 నెలలు పూర్తయ్యిందని, అయినప్పటికీ ఇప్పటివరకు కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించడంలో అధికారులు తీవ్ర జాప్యం చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికే సీడీఎం కార్యాలయం నుండి జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని సర్క్యులర్ వచ్చినా జిల్లా అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పరిపాలన మొత్తం మున్సిపల్‌గా సాగుతున్నప్పటికీ, కార్మికులకు మాత్రం గ్రామ పంచాయతీ వేతనాలు చెల్లించడం అన్యాయమని అన్నారు. మున్సిపాలిటీగా ఏర్పడిన నాటి నుంచి కార్మికులకు బకాయిలతో సహా జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏ రోజు నుండైనా సమ్మె చేపడతామని స్పష్టం చేశారు.

ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని సమస్యను పరిష్కరించి కార్మికులకు న్యాయం చేయాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీకాంత్, మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు మాట్ల రాజయ్య, ఆసిఫాబాద్ మున్సిపల్ యూనియన్ కార్యదర్శి తోట సమ్మయ్యతో పాటు శంకర్, ప్రభాకర్, దుర్గ ప్రసాద్, ఇస్తారి, నగేష్, బాలేష్, సాగర్, రమేష్ మరియు పెద్ద సంఖ్యలో మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

# హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో మంచిర్యాల రెడ్డి కాలనీలో ముగ్గుల పోటీలు

**మంచిర్యాల, 12, జనవరి ( ప్రజా జ్యోతి ):** హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా కేంద్రం లోని రెడ్డి కాలనీ లో ముగ్గుల పోటీలను సోమవారం నిర్వహించారు . ఇందులో పాల్గొన్నవారికి ప్రథమ ,ద్వితీయ ,తృతీయ బహుమతులతో పాటు 5 కాన్సలేషన్ బహుమతులను ఇచ్చారు. ఈ బహుమతుల ప్రదాత ముత్యాల కృష్ణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ మహిళా మణులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు .ఈ కార్యక్రమంలో హిందూ ఉత్సవ సమితి నగర కార్యవహ పర్వతాల నర్సయ్య , బాపూజీ, ఉత్సవ సమితి అధ్యక్షులు మంచు రాజ్ కిరణ్ , ప్రధాన కార్యదర్శి కర్ణకంటి రవీందర్, కోశాధికారి ముత్యాలు కృష్ణ, రామగిరి శ్రీనివాస్,కండె బద్రి నారాయణ, నాగారపు సంతోష్, వెంకట్ రెడ్డి, కంకణాల భాస్కర్ రెడ్డి, కాలనీవాసులు, మహిళలు పాల్గొన్నారు.



# ఖైరీ గ్రామంలో ప్రజల సమస్యలు తెలుసుకున్న ఆత్రం సుగుణక్క

**సర్పంచ్, ఉపసర్పంచ్‌కు శుభాకాంక్షలు; గ్రామాభివృద్ధికి హామీ**



**ఆసిఫాబాద్ టౌన్, జనవరి 12:** కెరమెరి మండలం ఖైరీ గ్రామంలో సోమవారం, కొమురంభీమ్ లో ఆసిఫాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క గ్రామస్థులతో నేరుగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ కవుడే నాగుబాయి మరియు ఉప సర్పంచ్ తాక్సండే వినోద్ కుమార్ ను శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. సుగుణక్క, గ్రామంలోని మౌలిక వసతులు, తాగునీరు, రోడ్లు, ఉపాధి అవకాశాలు, పథకాల అమలు వంటి అంశాలపై ప్రజల సమస్యలను విన్నారు. వాటిని పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. "ప్రజల అవసరాలను నేరుగా తెలుసుకోవడం, కి స్పందించడం ప్రజా ప్రభుత్వ లక్ష్యం," అని ఆమె చెప్పారు. అమితంగా మాట్లాడుతూ, "ఇది ప్రజల ప్రభుత్వం. బడుగు, బలహీన వర్గాల ప్రభుత్వమే. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రతి వర్గానికి సమానంగా దృష్టి సారించి రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నారు. గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి మద్దతు ఇస్తుంది," అని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో హాజరై తమ సమస్యలను సుగుణక్క దృష్టికి తెచ్చారు. ఆమె గ్రామాభివృద్ధికి తగిన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.

# తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీ సింబల్ కొరకు ఎన్నికల కమిషన్ కార్యాలయానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి శంకర్ గౌడ్ తో కలిసి వెళ్లిన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ

**జనవరి 12, సిర్పూర్(టి) నియోజకవర్గస్థాయి ప్రజా జ్యోతి ప్రతినిధి:** తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీ కి సింబల్ కేటాయించాలని( హైదరాబాద్) ఉన్న తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ కార్యాలయానికి పార్టీ ప్రధాన కార్యదర్శి తోడేటి శంకర్ గౌడ్ తో కలిసి వెళ్లిన టిఆర్ఎస్ (డి) పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ వారు మాట్లాడుతూ..... టిఆర్ఎస్ ( డి) పార్టీకి సింబల్ గుర్తు కేటాయించాలని ఈరోజు ఉదయం 11 గంటలకు డిడి కాపీ, అఫిడవిట్, గుర్తుతో సహా ఎన్నికల కమిషన్ కార్యాలయ సంబంధిత అధికారికి దరఖాస్తు చేసామని అన్నారు.ఒక్కరోజు ఆగవలసిందిగా ఎన్నికల కమిషన్ కార్యాలయ సంబంధింత అధికా రులు చెప్పారని పార్టీ రాష్ట్ర అధ్య క్షులు నరాల సత్యనారాయణ ఒక ప్రకటనలు తెలిపారు.పార్టీ గుర్తు ను మీ ముందే డిసైడ్ చేస్తామని చెప్పారని అన్నారు. రేపు పార్టీ (గుర్తు) సింబల్ డిక్లేర్ అయిన వెంటనే తీసుకువచ్చిన అనంత రం టిఆర్ఎస్ (డి) పార్టీ జెండాలు, కండవుల పై పార్టీ సింబల్ గుర్తు ను ముద్రించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ (డి) పార్టీ రాష్ట్ర అధ్య క్షులు నరాల సత్యనారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి శంకర్ గౌడ్ పాల్గొన్నారు.



# పారిగాం,కంచర్పేట్, లోన్వెల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లు నర్సరీలను ఏపీఓ,ఫీల్డ్ అసిస్టెంట్లు,పంచా యతీ సెక్రెటరీలతో కలిసి పర్య వేక్షించిన మండల అభివృద్ధి అధికారి సత్యనారాయణ

**జూన్ 12,సిర్పూర్ (టి) నియో జకవర్గ స్థాయి ప్రజా జ్యోతి ప్రతినిధి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండల కేంద్రంలోని పారిగావ్, కంచర్పేట్, లోన వెల్లి గ్రామపంచాయతీ పరిధిలోని పల్లె ప్రకృతి వనాలను, నిర్మాణ దశలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను, ఏపీఓ, ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ సెక్రెటరీ లతో కలిసి పరిశీలించిన ఎంపీడీఓ పి సత్యనారాయణ అనంతరం వారు మాట్లాడుతూ నర్సరీలలో ఉన్న చెట్లను ఈరోజు వాటరింగ్ చేశామని అన్నారు. అదేవిధంగా నిర్మాణ దశలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను సందర్శించి లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని కోరారు.లబ్ధిదారులు సకాలం లో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించు కోవడానికి కృషి చేసుకోవాలని అన్నారు.ఆలస్యం చేయకుండా వెనువెంటనే కట్టుకోవ లని సూచించారు.తెలంగాణరాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలు ఆత్మగౌరవంతో నివసించడానికి ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారం భించి పారదర్శకతతో అమలు పరుస్తుందని ఇట్టి అవకాశాన్ని ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు వినియోగించుకోని సకాలంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మా ణ పనులను వేగవంతం చేసుకోవాలని మోటివేషన్ చేశారు నిర్మాణ పనులను వేగవంతం చేయాలని లబ్ధిదారులను కోరారు ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, పి. సత్యనారాయణ,ఏపీఓ, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.





# భీమన్న జాతర మహోత్సవంలో శ్యామ్ నాయక్

**భీమన్న దేవస్థానం అభివృద్ధికి శ్యామ్ నాయక్ హామీ**

**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 12 ప్రజా జ్యోతి:** జోడేఘాట్ పంచాయతీ పరిధిలోని చిన్న పాట్నాపూర్ గ్రామంలోని భీమన్న దేవస్థానంలో సోమవారం ఘన జాతర మహోత్సవం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ అజ్మీరా శ్యామ్ నాయక్ పాల్గొన్నారు. గ్రామస్తులు, స్థానిక నేతలతో కలిసి దేవస్థానానికి చేరుకున్న శ్యామ్ నాయక్ గారికి ఆదివాసీ సంప్రదాయం ప్రకారం డోలు వాయిద్యాల మధ్య ఘన స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా, ఆయన సాంప్రదాయ నృత్యాలను పరిశీలించారు. శ్యామ్ నాయక్ గారు భీమన్న దేవస్థానం అభివృద్ధి, గ్రామ మౌలిక సదుపాయాలు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సమీక్షించి, ఆలయం మరియు గ్రామ అభివృద్ధి పనులను పూర్తి చేయడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే, ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలను భవిష్యత్తు తరాలకు అందించాలన్న కోరికను వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆసిఫాబాద్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ మంగ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దుర్గం సోమయ్య, ఎం.డి. నిజాం, అంకుశాపూర్ సర్పంచ్ టేకం గంగారం, వాంకిడి ఉప సర్పంచ్ దీపక్ ముండే, ఇతర గ్రామస్తులు, మహిళలు, యువత మరియు ఆదివాసీ పెద్దలు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ క్రికెట్ టోర్నమెంట్ అంగరంగ వైభవంగా

**ఆసిఫాబాద్, జనవరి 12 (ప్రజాజ్యోతి):** వాంకిడి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ వాంకిడి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి పక్కన స్వామి వివేకానంద జయంతి,సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ అంగరంగ వైభవంగా కొనసాగుతోందని నిర్వాహకులు తెలిపారు.ఇప్పటివరకు వందటీమ్స్ రావడం ఆడటం,100వ టీం పూర్తి కావడం జరిగిందని తెలిపారు.బీజేవైఎమ్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఏలగతి సుచిత్ మాట్లాడుతూ...యువతకు క్రీడలు మానసిక ఉల్లాసాన్ని,జీవిత గెలుపుకు మనోధైర్యాన్ని పెంపొందిస్తాయని అన్నారు.వాంకిడి మండల కేంద్రంలో అత్యంత క్రీడాకారులు ఉత్సాహ భరితంగా ఉన్నారన్నారు. యువత ప్రతి ఆటలో ముందుంటారన్నారు. ఉద్యోగంలో చదువులో ముందు ఉండాలని ఆకాంక్షించారు.యువత క్రీడల్లో రాణించి జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయిలో పథకాలను సాధించి సత్తా చాటాలని కోరారు.నూతన సరికొత్త పనులు చేస్తూ మంచి ఆలోచనలతో ముందుకు వెళ్తూ తల్లిదండ్రుల కళలను సహకారం చేయాలని సూచించారు.ఆటల్లో గెలుపోటములు జీవితానికి సరికొత్త సవాళ్లను,పట్టుదలను తెచ్చి పెడతాయన్నారు. ఆటల్లో గెలుపు, ఓటమి సహజమని పేర్కొన్నారు.పాల్గొనేందుకు ఆటగాళ్లు ఆసక్తి కనబరుస్తున్నారని నిర్వాహకులు హర్షం వ్యక్తం చేశారు.



## శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో మహా సమ్మేళనం..

అమరవీరుల స్తూపం వద్ద అలిశెట్టి ప్రభాకర్ కి నివాళులు

మంచిర్యాల, 12, జనవరి ( ప్రజా జ్యోతి ):

మంచిర్యాల పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద అలిశెట్టి ప్రభాకర్ జయంతి సందర్భంగా ఆయనకు పలువురు కవులు సాహిత్యాభిమానులు సోమవారం నివాళులు అర్పించారు. తెలంగాణా ప్రాంతం లోని మధ్య తరగతి జీవుల బతుకుల్ని పరిశీలించి, ఎనభై, తొంభై దశకాల్లోని సమాజానికి పోస్టుమార్టం చేసి ఆనాటి రుగ్మతల్ని సమాజానికి చాటిన కవి అలిశెట్టి ప్రభాకర్ అని, చిన్న చిన్న కవితల్లో గొప్ప భావాన్ని చెప్పటం అతని ప్రత్యేకత అని ఈ సందర్భంగా పలువురు కవులు అన్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటం ముందు పూలతో నివాళులు అర్పించి అతని సాహిత్యాన్ని మరియు జీవితాన్ని గుర్తు చేసుకున్నారు.



ఈ కార్యక్రమం లో కవులు ముత్యం నాగవర్మ, శ్రీమన్నారాయణ, బొలిశెట్టి నాగేంద్ర,తుమ్మల లక్ష్మారెడ్డి, సాహిత్యాభిమానులు కమల్, రమేశ్ తదితరులు పాల్గొన్నారుఎశ్రీశీఎ:ష్ట్రజూం://షవఎ.ష్ట్రఘ్యిఝజూజూ.షశీఎ/ ఎఎ212860-0153-4ఝ4ఝ-ఎ499-245ఎసస1టఎ31స

## చిన్నఅరటిపల్లి సమ్మక్క-సారలమ్మ జాతర కమిటీ ఎన్నిక

**తిర్యాణి, జనవరి 12 (ప్రజా జ్యోతి):**

కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా తిర్యాణి మండలంలోని చిన్నఅరటిపల్లి స్టేజి వద్ద కొలువుదీరిన శ్రీ సమ్మక్క-సారలమ్మ జాతర ఉత్సవాల నిర్వహణకు సంబంధించి నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక గ్రామ పెద్దలు, భక్తుల సమక్షంలో జరిగిన ఈ సమావేశంలో జాతర కమిటీ బాధ్యతలను బాధ్యతాయుతమైన వ్యక్తులకు అప్పగించారు. ?జాతర నూతన ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా గుండం రాంరాజు ఎన్నికయ్యారు. గౌరవ అధ్యక్షులుగా తుమ్మరం మాన్కు, జుగునాక కవిత, వెడ్మా శంకర్ బాధ్యతలు చేపట్టారు. ఉపాధ్యక్షులుగా చండి అశోక్, సీడం తులసిరామ్, జుగునాక జంగు, ఆకుల సత్తయ్యలను ఎన్నుకోగా ప్రధాన కార్యదర్శిగా కుడుమేత అర్జున్, కోశాధికారులుగా మార్నేని తిరుపతి, రాయి సీడం రవి ఎన్నికయ్యారు. వీరితో పాటు పలు ్రరు గ్రామ పెద్దలను కమిటీ సభ్యులుగా నియమించారు. ?ఎన్నిక అనంతరం కమిటీ సభ్యులు జాతర ఏర్పాట్లపై



కీలక చర్చలు జరిపారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు గుండం రాంరాజు మాట్లాడుతూ అడవి బిడ్డల ఆరాధ్య దైవాలైన సమ్మక్క-సారలమ్మ జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూస్తాం ప్రత్యేకించి తాగునీరు, వసతి, విద్యుత్ సౌకర్యాలను ఏర్పాటు చేస్తాం అని తెలిపారు. అందరి సహకారంతో జాతరను అత్యంత వైభవంగా నిర్వహిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

?ఈ కార్యక్రమంలో చిన్నఅరటిపల్లితో పాటు పరిసర గ్రామాల ప్రజలు, యువత మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఛత్రపతి ధైర్య సాహసాలకు మార్వేరైన....

## రాజమాత జిజావ్ ను ఆదర్శంగా తీసుకోవాలి

**వాంకిడి,జనవరి 12(ప్రజాజ్యోతి ):** హ్యూమన్ రైట్స్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు మధు బావల్కర్ ఛత్రపతి శివాజీ తల్లి రాజమాత జిజావు ధైర్య సాహసాలను నేటి మహిళలు పుణికి పుచ్చుకొని తమ తమ కుటుంబాలను ఆదర్శంగా తీర్చిదిద్దుకోవాలని హ్యూమన్ రైట్స్ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు మధు బావల్కర్ అన్నారు. సోమవారం వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్ లో నిర్వహించిన ఛత్రపతి జిజావు 428వ జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. జిజాబాయి ఒక వీర వనితగా, మాతృమూర్తిగా, మరియు మరాఠా సామ్రాజ్య స్థాపనలో ప్రముఖ పాత్ర పోషించిన వ్యక్తిగా భారతదేశ చరిత్రలో గుర్తుంచుకుంటారని. ఆమె ధైర్యం, పరాక్రమం, మరియు దేశభక్తి భారతీయులకు ప్రేరణగా నిలచాయని ఆయన అన్నారు.అనంతరం భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్ మాట్లాడుతూజిజాబాయి శివాజీ మహారాజ్ యొక్క పెంపకంలో ముఖ్య పాత్ర పోషించారు. ఆమె శివాజీకు ధైర్యం, పరాక్రమం, మరియు దేశభక్తి గుణాలను నేర్పించారు. శివాజీ యొక్క విద్యాభ్యాసం మరియు యుద్ధ కళలలో ఆమె ప్రముఖ పాత్ర పోషించారని,ఇలాగే ప్రతి ఒక్క మహిళ సిద్ధం కావాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన నృత్యాలు, జిజావు ఏకపాత్రాభినయం,చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు దుర్గం సందీప్, భారతీయ బౌద్ధమహాసభ మండల నాయకులు జయరాం ఉప్రే,దుర్గం దుర్గాజి, విజయ్ ఉప్రే, ఉపాధ్యక్షులు దుర్గం సునీల్ కుమార్, రోషన్ ,రాజేశ్వర్ శ్యామ్ రావు, జయంత్ కుమార్, నాగ్ సేన్, బలవంత్, మనోజ్ , పాండుజీ జాడే మండల రామ బాయి మహిళా మండలి సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాభివృద్ధిలో కార్మికుల సంక్షేమం ప్రధాన లక్ష్యం: ముండే దీపక్

**ఆసిఫాబాద్, టౌన్ జనవరి 12 (ప్రజా జ్యోతి):**



వాంకిడి గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్‌గా ముండే దీపక్ బాధ్యతలు స్వీకరించిన వెంటనే తన తొలి సంతకాన్ని గ్రామ పంచాయతీ కార్మికుల వేతనాల చెల్లింపుల కోసం వినియోగించారు. గ్రామ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న పారిశుద్ధ్య కార్మికులు, ఇతర సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ఉప సర్పంచ్ ముండే దీపక్ మాట్లాడుతూ, "గ్రామ పరిశుభ్రత మరియు అభివృద్ధి పనుల్లో నిత్యం శ్రమిస్తున్న కార్మికులకు వారి వేతనాలు సమయానికి అందేలా చర్యలు చేపడతాము. భవిష్యత్తులో కూడా గ్రామ ప్రజల సంక్షేమమే నా ప్రధాన లక్ష్యం," అని తెలిపారు. గ్రామంలోని పంచాయతీ సిబ్బంది, స్థానికులు మరియు ప్రజలు ఈ నిర్ణయానికి సంతోషం వ్యక్తం చేశారు.

## మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ తుది ఓటర్ జాబితా కార్యాలయం ఆవరణలో ప్రచురణ

్ర మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కే సంపత్ కుమార్

**మంచిర్యాల, 12, జనవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మొత్తం 60 డివిజన్ లలో తుది ఓటర్ జాబితా సోమవారం కార్యాలయం ఆవరణలో ప్రచురణ చేయడం జరిగిందని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కే సంపత్ కుమార్ సోమవారం తెలిపారు. ఆ జాబితాను కమిషనర్ తో పాటు మిగతా అధికారులు విడుదల చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఎన్నికల అధికారి హైదరాబాదు, శ్రీయుత సంచాలకులు పురపాలక పరిపాలన శాఖ, హైదరాబాదు ల ఆదేశాల ప్రకారము మున్సిపల్ సాధారణ ఎన్నికలు - 2025 నిర్వహణ కార్యక్రమంలో భాగంగా మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కూడా తుది ఓటర్ జాబితాను సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే. సంపత్ కుమార్ తో పాటు అసిస్టెంట్ కమిషనర్ మేనేజర్ ఎస్ కరుణాకర్, రెవెన్యూ ఆఫీసర్ కే శ్రీనివాసరెడ్డి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## 39 ఏళ్లుగా వైద్య సేవలు

**శాలువాతో సత్కరించిన డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణ**

**కెరమేరి జనవరి 12, ప్రజా జ్యోతి :** ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలానికి చెందిన జిల్లా ఫార్మాసిస్ట్ ఆఫీసర్ ఖలీల్ 39 ఏళ్లుగా ప్రజలకు నిస్వార్థంగా వైద్య సేవలు అందిస్తూ సమాజానికి విశేష సేవలందిస్తున్నారు. ఆయన సేవలను గుర్తించిన డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణ ఖలీల్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. 35ఏళ్ల క్రితం మండల కేంద్రంలో ని ప్రభుత్వ ఆసుపత్రిలో ఫార్మాసిస్ట్ గా విధుల్లో చేరారు. గతేడాది జిల్లా ఫార్మాసి ఆఫీసర్ గా భూపాల్ పల్లి బదిలీ పై వెళ్లాగా .. డిప్యుటీషన్ పై సి ఎస్ సి ఆసిఫాబాద్ కు వచ్చారు.కెరమెరి మండల కేంద్రంలో ఉంటూ సామాజిక వైద్య సేవలు అందిస్తున్న సేవలపై డీసీసీ అధ్యక్షురాలు మాట్లాడారు . కెరమెరి ప్రాంత ప్రజల ఆరోగ్య సంరక్షణలో ఖలీల్ పాత్ర అనిర్వచనీయమని అన్నారు. సుమారు 39ఏళ్లుగా మండలంలోని ప్రజలకు పేద, మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండి, ఎప్పుడైనా అవసరమైతే మందులు అందిస్తూ సేవలందించడం ప్రశంసనీయం అని కొనియాడారు. ఏ సమయంలోనైనా సమాచారం అందిస్తే చాలు అనారోగ్యం తో ఉన్న వారికి చికిత్స అందించేందుకు ముందుకు వస్తారు. విధుల్లో ఉన్నా లేకున్నా రోగి వద్దకు వచ్చి వైద్య సేవలు అందించడంలో పేరు సంపాదించారని పేర్కొన్నారు.

## ఉదయపు నడకలో సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే బొజ్జు పటేల్



ఖానాపూర్ నవంబర్ 16( ప్రజా జ్యోతి ) : నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో ఉదయపు నడకలో ప్రజా సమస్యల్ని తెలుసుకుంటూ ఆదివారం ఐదో వార్డులో ఎమ్మెల్యే బొజ్జు పటేల్ పర్యటించారు పట్టణంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లతో పాటు సిసి రోడ్లు డ్రైనేజీ పరిస్థితులను సమీక్షించారు ఈ సందర్భంగా పలువురు పట్టణ ప్రజలు పలు సమస్యల్ని ఎమ్మెల్యే కు వివరించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలోని అన్ని వాడల పరిస్థితులను పూర్తిగా అవగతం చేసుకున్నానని తప్పకుండా ప్రతి వాడలో గల సమస్యలన్నిటిని పరిష్కరించేందుకు ముందుంటానని అన్నారు ఆయన వెంట ఆయన వెంటవెంట మున్సిపల్ మాజీ చైర్మన్ రాజుర సత్యం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నిమ్మల రమేష్ మైనార్టీ పట్టణ అధ్యక్షులు షౌకత్ పాషా ఐదవ వార్డు మాజీ కౌన్సిలర్ పరిమి లత సురేష్ మూడో వార్డు మాజీ కౌన్సిలర్ జన్నారపు శంకర్ సీనియర్ నాయకులు మహమ్మద్ ఖాజా, తుమ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు

# ఫెన్సివ్ డ్రైవింగ్ పై అవగాహన

**రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతీ ఒక్కరూ డిఫెన్సివ్ డ్రైవింగ్ పాటించాలి**




నిర్మల్, నవంబర్ 16 (ప్రజాజ్యోతి): నిర్మల్ జిల్లా కేంద్రంలో రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల్లో రహదారి భద్రతపై చైతన్యం పెంచేందుకు నిర్మల్ జిల్లా పోలీసులు జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల సూచనల మేరకు ఈరోజు డిఫెన్సివ్ డ్రైవింగ్ పై విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ఇందులో భాగంగా రోడ్లపై ప్రయాణిస్తున్న వాహన దారులకు, ప్రజలకు నిర్మల్ పోలీసులు తెలియజేస్తూ డిఫెన్సివ్ డ్రైవింగ్ నియమాలు పాటిస్తూ, ఇతర వాహనదారుల నిర్లక్ష్యం వల్ల సంభవించే ప్రమాదాల నుండి మనలను మనం ఎలా కాపాడుకోవాలనే జాగ్రత్తల గురించి చాలా స్పష్టంగా తెలియ జేశారు.తప్పు దారిలో వచ్చే డ్రైవింగ్ వాహానాలను ముందుగానే గుర్తించాలని,మొబైల్ ఉపయోగించే డ్రైవర్లకు దూరంగా ఉండాలని, ఎవరైనా రోడ్డు పక్కన పార్క్ చేసిన వాహనాల డోర్లు అకస్మాత్తుగా తెరిచినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. అంతే కాకుండా సిగ్నల్ జంప్ చేసే వాహానాలను గమనించి తగు జాగ్రత్తలు పాటించాలని, ఎవరైనా వాహన దారులు అకస్మిక బ్రేకులు వేసినప్పుడు వారికి దూరంగా ఉండేందుకు అవసరమైన దూరం పాటించాలని సూచించారు.ఈ అవగాహన కార్యక్రమంలో జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని ఎస్. హెచ్. ఓ లు, సిబ్బంది పాల్గొన్నారు.

## 50 సంవత్సరాల పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

ఖానాపూర్ నవంబర్ 16 (ప్రజా జ్యోతి ) : ఖానాపూర్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 50 సంవత్సరాల క్రితం పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఆదివారం జరిగింది 1974,75 సంవత్సరపు బ్యాచ్ ఎస్ఎస్ స్సి విద్యార్థులు తమ చదువుకున్న పాఠశాల భవనంలో పాత జ్ఞాపకాలను నెమరేసుకొని సంతోషాన్ని వ్యక్తం చేశారు ఎక్కడెక్కడో స్థిరపడి పెండ్లిలు చేసుకొని ఉద్యోగాలు చేసి పదవి విరమణ పొంది పిల్లల పెళ్లిళ్లతో పాటు తాతలు నానమ్మలు అమ్మమ్మలైనా తమకు విద్యాబోధించిన గురువులు కనబడటంతో ఆనంద భాష్పాలను రాల్చారు గురువులు పిసదయ్య ఆర్ విఠల్ దేవన్న నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కార్యాల వెంకటేశ్వర్లు చిలుకూరి విజేందర్ ఎల్ రాజన్న ఏనుగు అశోక్ రెడ్డి సాబిక్ చైతన్య చంద్రశేఖర్ అంకం నరహరి విద్యాసాగర్ పూర్వ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు






## బొగ్గు గని కార్మికులకు శుభవార్త..

మంచిర్యాల, 12, జనవరి ( ప్రజా జ్యోతి ): బొగ్గు గని కార్మికుల సామాజిక భద్రత కోసం కేంద్ర ప్రభుత్వం కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ( సి.ఎం.పి.ఎఫ్) బిల్లు–2025 డ్రాఫ్ట్ ను రూపొందించింది. 1948 నాటి పాత చట్టాన్ని అప్డేట్ చేస్తూ రూపొందించిన ఈ బిల్లులో సింగరేణి కార్మికులకు ( ఎస్ సి సి ఎల్) పెద్దపీట వేశారని సమాచారం. సి-కేర్స్ డిజిటల్ పోర్టల్ ద్వారా ప్రావిడెంట్ ఫండ్ క్లెయిమ్స్ వేగంగా పరిష్కారం కావడమే కాకుండా, నెలవారి పెన్షన్లు కూడా నేరుగా ఆధార్ ద్వారా ఖాతాలో జమ కానున్నాయి. అలాగే ముఖ్యంగా గనుల ప్రమాదాల్లో నష్టపోయిన కుటుంబాలకు ఆర్థిక భరోసా ఇచ్చేలా కూడా ఇందులో నిబంధనలను సవరించారు. కాంట్రాక్టు కార్మికుల కోసం కూడా " పోర్టబిలిటీ" సౌకర్యాన్ని కూడా ఈ బిల్లులో చేర్చడం జరిగింది

## దేవస్థాన అభివృద్ధికి కృషి:శ్యామ్ నాయక్

ఆసిఫాబాద్, జనవరి 12 (ప్రజాజ్యోతి): కెరమెరి మండలం జోడేఘాట్ పంచాయతీ చిన్న పాట్నాపూర్ గ్రామంలోని భీమన్న దేవస్థానాన్ని నిర్వహించిన జాతర మహోత్సవంలో కాంగ్రెస్ పార్టీ ఆసిఫాబాద్ నియోజక వర్గం ఇంచార్జి అజ్మీరా శ్యామ్ నాయక్ ,కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి పాల్గొన్నారు. దేవస్థానానికి వచ్చిన శ్యామ్ నాయక్ కి గ్రామస్తులు ఆదివాసీ సంప్రదాయం ప్రకారం డోలు వాయిద్యాల నడుమ ఘన స్వాగతం పలికారు. ఆసిఫాబాద్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ మంగ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఆదివాసీ పెద్దలతో కలిసి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన శ్యామ్ నాయక్ వారితో పాటు జాతరలో ఏర్పాటు చేసిన సాంప్రదాయ నృత్యాలను తిలకించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. భీమన్న దేవస్థానం అభివృద్ధి, గ్రామంలో ఉన్న మౌలిక సదుపాయాలు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆరా తీసి, ఆలయం, గ్రామ అభివృద్ధికి అవసరమైన అభివృద్ధి పనులను పూర్తిచేసేందుకు కృషి చేస్తామని భరోసా ఇచ్చారు.ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలు గుర్తింపును కాపాడుకుంటూ భవిష్యత్ తరాలకు అందించాలని కోరారు. మార్కేట్ కమిటీ ఛైర్మన్ మంగ, సీనియర్ నాయకులు దుర్గం.సోమయ్య,ఎండి.నిజాం,అంకుశాపూర్ సర్పంచ్ టేకం.గంగారం, వాంకిడి ఉప సర్పంచ్ దీపక్ ముండే, గిడ్డప్పా ఆదివాసీ పెద్దలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

## పాపకు మెరుగైన వైద్య చికిత్స అందించాలి:ఎమ్మెల్యే



ఆసిఫాబాద్, జనవరి 12 (ప్రజాజ్యోతి): రెబ్బెన మండల గ్రామ నివాసి సయ్యద్ అఫ్రోజ్ అలీ కుమార్తె ప్రమాదవశాత్తు చేతికి గాయం కావడంతో హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న చిన్నారి అనభియా ను పరామర్శించిన ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి.. అనంతరం చిన్నారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని హాస్పిటల్లోని వైద్యులతో మాట్లాడి, పాపకు మెరుగైన వైద్య చికిత్స అందించాలని కోరారు.మాజీ ఉపసర్పంచ్ బొమ్మినేని శ్రీధర్, నవీన్ జైస్వాల్, మాణిక్యరావు, వినోద్ జైస్వాల్, ఎర్రం తిరుపతి, బొమ్మినేని శ్రీనివాస్, అజ్మీర శేఖర్, శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

# పరమాత్ముని పరిణయ మాడిన పతితపావని గోదా ఆండాలు

**ఖానాపూర్ జనవరి 12( ప్రజా జ్యోతి ) :** నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని శ్రీ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఆలయ ప్రాంగణంలోప్రతి ఏటా జరిగే ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా గోదారంగనాధుల కళ్యాణం కమనీయం రమణీయంగా ఘనంగా వేద పండితులు నరసింహమూర్తి సందీప్ శర్మ ఆధ్వర్యంలో కన్నుల పండుగ సోమవారం జరిగింది .కార్తీక మాసం,ధనుర్ మార్గశిర,మాసాలు ఆధ్యాత్మిక చింతనకు భక్తి భావానికి పూజలకు దీక్షలకు నిలయమైన పవిత్ర మాసాలు. అయితే ఇందులో వైష్ణవ సాంప్రదాయానికి చెందిన ధనుర్మాస మహోత్సవ నెల రోజుల పాటు ప్రాతంకాల మబ్బున 30 రోజులపాటు రోజుకో పాశు రంగ గోదా ఆండాళ్ దేవి రచించి పటణం చేసిన వాటిని పవిత్రంగా ఆచరించడమే ఈ మాసం యొక్క లక్ష్యం అని ఈ పాశుర పట్టణ భక్తి భావనలతో చేసి సాక్షాత్ పరమాత్మనే పరిణయ మాడిన గోదా కళ్యాణాన్ని తిలకించడం పుణ్యఫలం అని వేద పండితులు నరసింహమూర్తి అన్నారు ఈ మేరకు నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణం ఉత్తరవాహిని గౌతమి తీర ప్రాంతంలోని పద్మావతి నగర్ లో గల శ్రీ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర దేవాలయంలో అత్యంత వైభవంగా నెల రోజుల పాటు ధనుర్మాస ప్రత్యేక పూజలు జరిగాయి. ఆలయ ఆస్థాన వేద పండితులు శ్రీశ్రీశ్రీ చక్రపాణి వాసుదేవ చారి ఆశీస్సులతో అనువంశిక వారసులు లక్ష్మీ వెంకటేశ్వర



ఆలయ అర్చకులు వేద పండితులు చక్రపాణి నరసింహామూర్తి ఆలయ ప్రాంగణంలోని ప్రాచిన ప్రసన్నాంజనేయ ఆలయ అర్చకులు పండితులు నిమ్మగడ్డ సందీప్ శర్మల సహాయ సహకారాలతో సోమవారం గోదా రంగనాథ కళ్యాణం కమనీయం రమణీయంగా ఆధ్యాంతం భక్తి భావనలతో గోవింద నామ స్మరణతో వేలాది భక్తుల మధ్య మెల తాళాలతో అంగరంగ వైభవంగా కళ్యాణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఇందులో కోధాకృష్ణ ప్రార్ధన ఆలయ పండితులు వద్దిపర్తి వెంకటరమణ చార్యులు పాల్గొన్నారుఆలయ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు అడ్ల గట్ల రాజన్న నిమ్మల రమేష్ కుమారం రామానుజచారి కల్వకుంట్ల నారాయణ ఇతర దంపతులచే గోదా కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు అనంతరం అమ్మవారికి ఓడి బియ్యం కార్యక్రమం తో పాటు కట్న కానుకలు సమర్పించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు

## సంక్రాంతి పండుగ ఎప్పుడు జరపాలి

### స్పష్టం చేసిన నిర్మల్ బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు

**నిర్మల్, జనవరి 12 (ప్రజా జ్యోతి ):** నిర్మల్ జిల్లా కేంద్రంలో స్థానిక అర్చకుల సమక్షంలో పండుగలు ఎప్పుడు జరుపుకోవాలి అనే అణిచ్చితి నెలకొన్న సందర్భంలో ఒక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు ఓరుగంటి. గుణవంతురావు జోషి మాట్లాడుతూ పండుగల మీద ప్రతిసారి చర్చ ఏర్పాటు చేయడం జరుగుతుంది ఎందుకంటే భక్తుల యొక్క సందేహాలను నివృత్తి చేయడానికే ఈ సమావేశం ఏర్పాటు చేసి నిర్ణయం వెలువడించడం జరిగింది. పండుగలను ఈ తేదీలలో జరుపుకోవాలని అధ్యక్షులు అన్నారు. శ్రీమత్ విశ్వావసు నామసంవత్సర పౌష్య కృష్ణ ఏకాదశీ తేది 14-01-2026 బుధవారము రోజున సర్వేషాం షట్తిల ఏకాదశీ మరియు భోగీ పండుగ.తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ విధ్వత్ సభ



నిర్ణయానుసారముంగా సూర్యాస్తమం తర్వాత రాత్రి.గం. 08-49 ని.లకు ఉ.షాడా ద్వితీయ పాదే రవి మకర సంక్రమణ ప్రవేశం. కావున తేది 15-01-2026 గురువారము రోజున మకర సంక్రాంతి పండుగ ఉత్తరాయణ పుణ్య కాలము.తేది 16-01-2026 శుక్రవారము రోజున కనుమ పండుగ జరుపుట శాస్త్ర ప్రామాణికమైనది భావించి ఆచరించాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో నిర్మల్ బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు గునువంత్ రావు జోషి వారితోపాటు సిర్గ.రాఘవేంద్ర శర్మ,, ఓరుగంటి ప్రశాంత జోషి, గాడి చర్ల గౌతమ్ శాస్త్రి, గాడి చర్ల రవిచంద్రశాస్త్రి, గాడి చర్ల దివాకర్ శర్మ,మంగళంపల్లి దత్తాత్రేయ శర్మ, శెట్టి పెల్లి కిరణ్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులకు తక్షణ పరిష్కారం చూపాలి

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, జనవరి 12 (ప్రజా జ్యోతి ):** నిర్మల్ జిల్లా కేంద్రంలో ప్రజల నుండి వచ్చే ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుండి అర్జీలను ఆమె స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే స్పందించాలని సూచించారు. ముఖ్యంగా మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే పరిష్కార మార్గాలు చూపాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో సంబంధిత శాఖలన్నీ పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆమె



సూచించారు. త్వరలో జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటన ఉన్న నేపథ్యంలో, అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ఆయా శాఖలకు సంబంధించిన పూర్తి సమాచారం, నివేదికలతో అధికారులు సిద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు. అలాగే, జిల్లాలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి వెంటనే పూర్తి చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ పథకమైన అటల్ పెన్షన్ యోజన అమలులో జిల్లా 107 శాతం నమోదు సాధించినందుకు గాను, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ గోపాల్ ను కలెక్టర్ ఈ సందర్భంగా శాలువాతో సన్మానించి అభినందించారు. అనంతరం జిల్లా అధికారుల సంఘం నూతన క్యాలెండర్‌ను కలెక్టర్ అధికారులతో కలిసి ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు.



## పల్లెల్లో సినీ కళాకారులు తయారవడం హర్షనీయం

### ఈ మట్టి నీది కాదురా ప్రోమో రిలీజ్ లో సీఐ సిహెచ్ అజయ్ కుమార్ వెల్లడి

**ఖానాపూర్ జనవరి 12 (ప్రజా జ్యోతి ) :** పల్లె ప్రాంతాల నుండి సినీ కళాకారులతో పాటు డైరెక్టర్ మ్యూజిక్ డైరెక్టర్ సింగర్లుగా ఎదగడం హర్షనీయమని ఖానాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ అజయ్ కుమార్ అన్నారు మండలంలోని కొత్తపేట బావపూర్ కళాకారులు నిర్మించిన షార్ట్ ఫిలిం ఈ మట్టి నీది కాదురా తండ్రి ఎమోషనల్ సాంగ్ ప్రోమో రిలీజ్ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కంప్యూటర్ యుగంలో అంతరించిపోతున్న ప్రేమలను తెలియజేసేందుకు కుటుంబ సందేశాత్మక షార్ట్ ఫిలింలో రావడం ఇందులో తండ్రి పడ్డ బాధల్ని పాట రూపంలో చిత్రీకరించడం అభినందనీయమని కళాకారులను కొనియాడారు ఈ కార్యక్రమంలో పాట రచయిత దర్శకత్వం పెద్ది గణేష్ రంగు సింగర్ మల్లె బాగా రామకృష్ణ నిర్మాతలు అమరగోని శ్రీనివాస్ రూప డిఓపి ఎడిటింగ్ వరుణ్ బట్టు మెయిన్ లీడ్ యాక్టర్ బొమ్మన రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

తెలంగాణ ఉద్యమకారుల

## చలో ఇందిరా పార్క్ కరపత్రాల ఆవిష్కరణ



**ఖానాపూర్ జనవరి 12 (ప్రజా జ్యోతి ):** తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం రాష్ట్ర కమిటీ అదేశాల మేరకు నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండల కేంద్రంలో లోని తెలంగాణ చౌక్ లో ఉద్యమకారులు కరపత్రాలను ఆవిష్కరించారు అయితేఛలో ఇందిరా పార్క్ హైదరాబాదు లోని ధర్నాచౌక్ లో పోరుదీక్ష కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు కార్యక్రమం లో నిర్మల్ జిల్లా అధ్యక్షులు కోలా వెంకటేష్, గౌరవ అధ్యక్షులు నేదురి సాయిరాజ్ ఉపాధ్యక్షులు కోరుట్ల సిద్దు సింగర్, ప్రధాన కార్యదర్శి టేకులపల్లి భోజన్న (దరువు)కార్యదర్శి బిర్కుల సురేష్,కోశాధికారి కొమ్మోజీ స్వామి, ప్రధాన సలహాదారులు అష్ట దిగంబర్,సలహాదారులు నాగిల్ల రాజేందర్ పోరు కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అత్యవసర సమయంలో రక్త దానం చేసిన యువకుడు



**మామడ జనవరి 13 (ప్రజా జ్యోతి):** సాఫీగా కాలం సాగిపోయేటప్పుడు తెలియదు ఏ క్షణం ఏ ఆపద ముంచుకు వస్తుందో అందరూ ఉన్నా అనుకోని కష్టం తలుపుతడితే ఎవరి ఆధారమూ దొరకని క్లిష్ట పరిస్థితులలో ముందుకు వచ్చి మనకు తోడుగా నిలిచే ఒక మానవత్వపు మాణిక్యమే ఆ ఆపద్బాంధవుడు.. ఏ రక్తసంబంధమూ లేని మహాత్ముడతడు పరోపకారమే పరమావధిగా ఎదుటివారు ఆపదలో ఉంటే నేనున్నంటూ ధైర్యంగా నిలబడే వ్యక్తి అతడు నిర్మల్ జిల్లా భైంసా కిసాన్ నగర్ వాసి పవనరాజ్ యువకుడు ఈరోజు అత్యవసరంగా భైంసా సాక్షి హాస్పిటల్ లో నవనీత అనే పెసెంట్ కు దీం రక్తం కావాలి అని అనగానే వెంటనే వెళ్లి రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నాడు.

# గోండుల (ఆదివా సిల) కుంభ మేళ

జార్దేవి మహాదేవున్ని ప్రత్యక్షం చేసుకుని శివుని ద్వారా వరం పొందుతుంది. ఈ వరంతో 12 సంవత్సరాలు ప్రతి రోజు నియ మనిష్ఠలతో బేరులి (మర్రి వృ క్షం) దగ్గర పాము పుట్టకి కల శం లేదా జార్ తో ప్రతిరోజు పు ట్టకి జలాభిషేకచేసి పూజిస్తుంది. ఫలితంగా జార్దేవ్ కి భార్ దేవ్ జన్మిస్తారు. భార్ దవ్ కి నాగ మోతితో వివాహం జరిపిస్తుం ది. ఈ వివాహ కార్యక్రమాన్ని ఈరా సుఖ తాత పర్యవేక్షణ లో జరుగుతుంది. వీరు నాగ బీడ్ ప్రాంతంలో స్థిరపడతారు. వారసత్వంగా వస్తున్నాం 'కల శం' 'జారీ' లేదా 'మురడి'ని త న కుమారుడైన జలకల్ దేవు నికి అప్పగించి వీరు తండ్రి మా ట ప్రకారం కేస్లాపూర్ గ్రామం వచ్చి గ్రామానికి పునాది వేసి అక్కడి స్థిరపడతారు. వీరికి ఏడుగురు కుమారులు సం తానం కలరు కేస్లాపూర్ లో పాడిపంటలు, వ్యవసాయం, పంటల అత్యంత దిగుబడితో ధన రాశులతో కళకలాడుతుం డెను. ఇలాంటి సమయంలో కేస్లాపూర్ గ్రామంలోకి దుష్ట శ క్తులు ప్రవేశిస్తాయి.దీంతో తమ పంటలు, సంపద పూర్తిగా నాశ నం అవుతుంది. ఇలాంటి సమ యంలో తమ దైవం నాగోబా, పాము లేదా సర్పం కేస్లాపూర్ గ్రామంలోకి వచ్చి ఇక్కడే స్థిరా నివాసం ఏర్పరుచుకోవడం వ ల్ల దుష్టశక్తులు మాయమై ము నుపటి పంటలు పశు సంపద సమృద్ధిగా అభివృద్ధి చెందు తుంది. దీనికి ప్రతీక గానే ప్రతి సంవత్సరము గోండ్స్ పుష్య మాసంలో ప్రతి ఏడాది జలం తో నాగ దేవునికి అభిషేకం చే సి సాంప్రదాయ, సంగీత వా యిద్యాలతో ఆచార ప్రకారం ప్ర తి ఏడాది జాతర జరుపు తు న్నారు.

**జాతర కి ప్రచారం......**

గోండ్స్ ఆదివాసులు తమ ఆచారం ప్రకారం ముందుగా 'చకడా' (ఎడ్ల బండి)తో నాగో బా పీఠాధిపతి ఇంటి నుంచి బ యలుదేరి తమ బంధువులు గోండ్ వారి గ్రామాలకి వెళ్లి ప్ర చారం చేస్తూ పూజకు కావల సిన కుండలను సిరికొండ గ్రా మంలో గల గుగ్గిళ్ళ వంశం వా రికి తమ పూజకు కావలసిన మట్టికుండలు తయారు చేయ మని చెప్పి కటోడ మరియు గా ధే ప్రధాన్ తిరిగి పీఠాధిపతి ఇం టికి చేరుకుంటారు. దీనిని 'చం దుర్ ధూప్ష అని కూడా అంటా రు.

**అభిషేకజలం కోసం గోదావరి కి పాదయాత్ర**

నాగోబా పీఠాధిపతి మేస్రం వెం కట్రావు పటేల్ ఆవరణలో అం దరూ హాజరై గత ఏడాది పెద్ద మట్టి కుండలో భద్రపరిచిన క ల శాన్ని బయటికి తీసి, తొమ్మి ది మీటరుల తెల్లని వస్త్రం లో కళశాన్ని ఉంచి మూటకట్టి గత సంవత్సరం వాడిన పాత వెదు రు కర్రలు తీసుకొని నాలుగు ది క్కులకు నమస్కరించి ముందు వరుసలో ప్రధాన్ (పర్ధాన్)జాడీ లేదా మూరడి లేదా కలశం క టోడ (పూజారి) తీసుకొని నడు స్తుంటే వెనకాల ఇతర భక్తులు సాంప్రదాయ దుస్తులైన తెల్లని షర్టు తలకి తెల్లని పాగా ధరిం చి చెప్పులు లేకుండా పాద యాత్రలో వీరు వడగాం, సాలే వాడ, హస్నాపూర్, గౌరీ, కల మడుగు దగ్గర గోదావరి ఒ డ్డు కు చేరుకుంటారు.గత ఏడాది వాడిన పాత వెదురు కర్రలు గో దావరిలో వదిలిపెట్టి గోదావరికి నమస్కరించి ఈ కలశం లో కొ త్త జలాన్ని సేకరించి తిరుగు ప్ర యాణాన్ని ఉట్నూరు నుండి ఇంద్రవెల్లి చేరుకొని, ఇంద్రవెల్లి లో 'ఇంద్రాణి దేవి'కి పూజ చేసి అనంతరం కేస్లాపూర్ లో గల ఆలయం ఆవరణలోని మర్రి చె ట్టు దగ్గర పాదయాత్రకు వెళ్లిన టువంటి వారు చేరుకుని నీటి జాడిని మర్రి చెట్టుపై కడతారు. మర్రిచెట్టు నీడలో మూడు రో జులు సేద తీరుతారు. ఈ స మయంలో తమ కుటుంబాల ను తమ ఇతర కుటుంబ స భ్యులు, బంధువులు ఎడ్ల బం డ్ల ద్వారా నాగోబాకి చేరుకుం టారు. ఈ మర్రిచెట్టు దగ్గర మూడు రోజులు 'గాదె ప్రధాన్ల రాజ్ గోండుల యొక్క చరిత్ర, నాగోబా చరిత్ర, పురాణాలు, ఇతిహాసాలు,సంగీత వాయి ద్యాం, కిక్రి వాయిస్తూ పారా యణం చేస్తారు.

**తూమ్ కార్యక్రమం**

మహా పూజకి రెండు రోజుల ముందు మేస్రం వంశీయులు స్వర్గస్తులైన మాతృ, పితృ దే వతల జ్ఞాపకార్థం నిర్వహించే కార్యక్రమం. మొత్తం కార్యక్ర మం వంశీయులను 22 కిత్తా లు అనగా గ్రూపులుగా చేసి వారికి వివిధ పనులను విభ జించి 22 కీత్తల వారు పూజకు సంబంధించిన సామాగ్రి, వంట సామాగ్రి ఒకే చోట సేకరిస్తారు దీన్ని 'సేసా' అంటారు.

**కుర్వింగ్ సియావాళ్:**

మేస్రం వంశంలోని వివిధ కీత్త వారు పూజకి సంబంధించిన మట్టికుండలను పంపకాన్ని పీ ఠాధిపతి పటేల్, కటోడా, గాదే ప్రధాన్, ప్రధాన్స్ సమక్షంలో ముందుగా భూమాతకి పూజ చేసి, భూమికి తంబాకు లేదా బీడీ ఆకు సమర్పించి నమస్క రించి నాలుగు దిక్కులకు నమ స్కరించి అనంతరం కిత్తాల వా రీగా ఒక్కొక్కరికి మట్టి కుండ లను పంపిణీ చేస్తారు. ఈ మ ట్టి కుండలతో మత్తి చెట్టు దగ్గ ర గల కోనేరు నుండి జలం సేక రించి పూజాకార్యక్రమానికి నై వేద్యం తయారీకి ఈ జలన్నే ఉ పయోగిస్తారు. ఈ కార్యక్రమం లో తమ అల్లుళ్ళకు భాగ స్వా మ్యం కల్పిస్తారు.

**పుట్ట తయారు చేయుట:**

ఆలయం ఆవరణలో గల గత సంవత్సరం తయారు చేసిన మట్టి పుట్టను నూతన వెదురు కర్రలతో అల్లుళ్ళు పగలగొట్టి నీ టిని చల్లి మట్టి బంతులను త యారుచేసి ఆ బంతులను 'సత్తిక్ దేవి' ఆలయం నాగోబా ఆలయంలో మట్టి బంతులకి పూజ చేసి అనంతరం పుట్ట త యారు చేస్తారు. పుట్ట ఒకరోజు పగలకుండా ఉన్నట్లయితే త మ అన్నదమ్ములు, ఆడ పదు చులు, బంధు గణం సుఖ సం తోషాలతో ఉంటారని నమ్ము తారు. ఈ క్రమం కార్యక్రమం జ రుగుతున్నంత సేపు తమ సాం ప్రదాయ సంగీత వాయిద్యాల యిన తుడుం, డోలు, పెప్రే, కా లికోమ్ చప్పుళ్ళతో కార్యక్ర మం జరుపుతారు.

**గోవాడ్ :**

నాగోబా స్థల పురాణం ప్రకారం తమ పూర్వీకులకు సంబంధి చినటువంటి పశువుల పాక ప్ర స్తుతము ఇటుకలతో గోవాడ్ నిర్మించారు. దీంట్లోనే తమ ఆ డపడుచులు సేద తీరి తమ పూజ సామాగ్రిని ఉంచి దీపా రాధన చేస్తారు. పూజకు సం బంధించినటువంటి నైవేద్యం ప్రసాదం ఇక్కడనే తయారు చేస్తారు.

**మహా పూజ:**

ఈ కార్యక్రమంలో బెజ్జా కార్ కి త్త కానుకలుగా అన్ని కిత్తలు వారు అందించిన డబ్బుతో పూజ సామాగ్రి కొనుగోలు చేసి పుష్య అమావాస్య రోజున రా త్రి సమయంలో నాగోబాకి గో దావరి జలంతో అభిషేకంతో మహా పూజ కార్యక్రమాన్ని ర హస్యంగా కటోడ, పటేల్స్, ప్ర ధాన్ మాత్రమే చేస్తారు. పూజ అనంతరం తమ బంధువులే గాక భక్తులందరూ హాజర వు తారు. ఈ కార్యక్రమాలతో జా తర మొదలవుతుంది. దేవుని సందర్శన కూడా మొదల వు తుంది. మహా పూజ అనంతరం అర్ధ రాత్రి సమయంలో ఆదివాసి మేస్రం వంశంలోని కొత్త కోడ ళ్ళు అప్పటివరకు నాగోబా ఆ లయం ప్రవేశంచేయనటువంటి కోడళ్ళు ఈ కార్యక్రమం తో ఆ లయ ప్రవేశం చేస్తారు.



## స్వామి వివేకానందుడి బోధనలు యువతకు ఎంతో అవసరం

**మామడ జనవరి 13 (ప్రజా జ్యోతి):** మామడ మండలంలోని పొన్కల్ గ్రామంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలను హిందూ వాహిని ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గ్రామ ప్రధాన కూడలిలో గల జెండా వద్ద ఉన్న స్వామి వివేకానందుడి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇనుప కండరాలు.. ఉక్కు నరాలు.. వజ్ర సంకల్పం అంటూ స్వామి వివేకానంద చేసిన బోధనలు నేటి యువతకు ఎంతో అత్యవసరమైనవని పలువురు అన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశానికి దిశా నిర్దేశం చేయగలిగే శక్తి కేవలం యువతలోనే ఉందని నమ్మిన స్వామి వివేకానందుడు ఎక్కువ బోధనలు యువజనుల కోసం చేశారని పేర్కొన్నారు. పట్టుదలను నిర్వీర్యం చేయకండి. నిర్భయంగా ముందుకు సాగండి. విజయం దానంతట అదే వరిస్తుందనేటూ వివేకుడి బోధనలు ఎందరో జీవితాల్లో వెలుగులు నింపాయని గుర్తు చేశారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ సద్గుణాలను అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు విడి సి మరియు వి టి డి సి సభ్యులు గ్రామ ప్రజలు విశ్వ హిందూ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## స్వామి వివేకానంద 163 వ జయంతి



**సోన్, జనవరి 12(ప్రజా జ్యోతి):** వెల్మల్ బొప్పరం గ్రామం లో ఇందూర్ విభాగ్ కార్యవాహ రాజులవార్ దిగంబర్ మాట్లాడుతూ స్వామి వివేకానంద జయంతి ని జాతీయ యువజన దినోత్సవంగా జరుపుకుంటున్నాం. ప్రపంచానికి స్వామి వివేకానంద ప్రేరణ, హిందూ సంస్కృతిని హిందూ ఐక్యత ను చాటిన మహనీయులు స్వామి వివేకానంద అన్నారు. సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించే కాలమే మకర సంక్రమణము. మకర సంక్రమణము నుండి ఉత్తరాయణ పుణ్యకాలము ప్రారంభము అవుతుందని చెప్పారు. ఈ కార్యక్రమం లో బొప్పారం వెల్మల్ గ్రామ సర్పంచ్ లు నరేష్, సాగర్ లు, ఖండ కార్యవాహ చిన్నయ్య, స్వయంసేవకులు, బాలలు పాల్గొన్నారు.

## ఈనెల 16న జిల్లాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాక

**మామడ జనవరి 13 (ప్రజా జ్యోతి):** మామడ మండలం లోని పొన్కల్ సదర్మాట్ బ్యారేజీ ప్రారంభోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 16న శుక్రవారం నిర్మల్ జిల్లాలో పర్యటిస్తారని కాంగ్రెస్ పార్టీ నిర్మల్ నియోజకవర్గ ఇన్చార్జి కూచాడి శ్రీహరి రావు సోమవారం తెలిపారు. మామడ మండలం పొన్కల్ గ్రామంలో గోదావరి నదిపై నిర్మించిన సదర్మట్ బ్యారేజ్ ను ప్రారంభిస్తారని పేర్కొన్నారు. అనంతరం నిర్మల్ జిల్లా కేంద్రంలో నిర్వహించే భారీ బహిరంగ సభలో ముఖ్యమంత్రి పాల్గొంటారని, పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. సీఎం రాకను దృష్టిలో ఉంచుకొని జిల్లా, మండలాధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్ని రకాల ఏర్పాట్లను పరిశీలించారు.



## దుబాయ్ లో పద్మశాలిల సంక్రాంతి వేడుకలు

**ఖానాపూర్, జనవరి 12 (ప్రజా జ్యోతి ):** దుబాయిలో అరబ్ దేశంలో తెలుగు వాళ్లు సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. లవ్ లేక్ యుఏఈ దుబాయ్ లో పద్మాశాలి కుటుంబ సభ్యులు ఉత్సాహంగా, సంప్రదాయబద్ధంగా 145 మందికి పైగా సభ్యులు పాల్గొనడంతో పండుగ వాతావరణం నెలకొంది సాంస్కృతిక వైభవంతో సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు కార్యక్రమంలో జంటల ఆటలు, మహిళల ఆటలు, పిల్లల ఆటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పిల్లల భోగి పళ్ళు కార్యక్రమం తెలుగు సంప్రదాయాల గొప్పతనాన్ని చాటుతూ అందరి మన్ననలు పొందింది. చిన్నారులు పాల్గొన్న పోస్టర్ మేకింగ్ కార్యక్రమం సంక్రాంతి పండుగ సారాన్ని సృజనాత్మకంగా ప్రతిబింబించింది. వేడుకలకు మరింత ప్రత్యేకతను చేకూర్చుతూ ఎటిఎం రెస్టారెంట్, అబుదాబి అందించిన సాంప్రదాయ తెలుగు వంటకాలు పాల్గొన్న వాళ్లని ఆకట్టుకున్నాయి. అలాగే నిర్వహించిన హౌజీ ఆట అందరినీ ఉత్సాహంగా పాల్గొనేటట్లు చేసి వేడుకల్లో ఆనందాన్ని నింపింది. ఈ సందర్భంగా కార్యక్రమానికి సహకారం అందించిన స్పాన్సర్లను సత్కరించడం, అలాగే సీనియర్ సిటిజన్లను గౌరవించడం జరిగింది. వివిధ పోటీల్లో విజయం సాధించిన వారికి బహుమతులు అందజేశారు. తక్కువ సమయంలోనే వేడుకలను సమర్థవంతంగా నిర్వహించినందుకు హోస్ట్ పవన్ ను నిర్వహకులు ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమం విజయవంతానికి కృషి చేసిన అశోక్, లక్ష్మీనారాయణ నిర్వాహక బృందానికి సహకారం అందించారు. ఇందులో జగదీశ్, సురేష్, సందీప్, రాజేష్, శ్రీనివాస్, నాగేంద్ర, జన, సతీష్, నరేందర్, ఉమేష్, శిరీష్, కపిల్ల సహకారం విశేషంగా నిలిచింది. అంతేకాకుండా, ఈ వేడుకల సందర్భంగా యూఏఈ పద్మశాలి గ్రూప్ స్థాపక సభ్యులు సదానంద్, సుధాకర్, కలుసుకోవడం నిర్వాహక బృందానికి మరింత ఉత్సాహాన్ని అందించింది. ఈ సంక్రాంతి వేడుకలు ఆకట్టుకున్నాయిల

## పేదల ఆరోగ్య సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

**కాంగ్రెస్ నిర్మల్ ఇన్చార్జి శ్రీహరి రావు**



**లక్ష్మణ చాంద, 12 (ప్రజా జ్యోతి):** ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పేదల ఆరోగ్య సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని నిర్మల్ నియోజకవర్గం ఇన్చార్జి శ్రీహరి రావు అన్నారు. నిర్మల్ కే ఎస్ ఆర్ క్యాంప్ కార్యాలయంలో సోమవారం రోజున లక్ష్మణ చాంద మండలానికి చెందిన 11మంది లబ్ధిదారులకు 4 లక్షల 90 వేల 500 రూపాయల విలువగల సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఈటల శ్రీనివాస్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు వద్దాల రాజేశ్వర్, మాజీ వైస్ ఎంపీపీ కొండ్ర నరేష్ రెడ్డి, మాజీ సర్పంచ్ అబ్బిడి ప్రతాపరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుంకరి సురేష్, ఆత్మ కమిటీ డైరెక్టర్ కిరణ్ ఠాకూర్, నాయకులు బెట్టింగ్ రజనీకాంత్, కప్ప కంటి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఖానాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో కాషాయ జెండా ఎగురవేద్దాం

**బీజేపీ నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్ పిలుపు**



**ఖానాపూర్ జనవరి 12 (ప్రజా జ్యోతి ):** ఖానాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో కాషాయం జెండా ఎగురవేద్దామని బీజేపీ నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్ పిలుపునిచ్చారు సోమవారం ఖానాపూర్ పట్టణ అధ్యక్షులు కీర్తి మనోజ్ ఆధ్వర్యంలో ఖానాపూర్ మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన రితేష్ రాథోడ్ బీజేపీ శ్రేణులకు దశ దిశ నిర్దేశం చేసారు. పట్టణంలోని అన్ని వార్డులలో కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. త్వరలోనే మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ రానున్న నేపథ్యంలో కౌన్సిలర్ ఆశావాహులు ఇంటింటికి వెళ్లి నరేంద్ర మోడీ దేశానికి చేస్తున్న సేవలను వివరించాలని అన్నారు ప్రతి ఒక్కరు బిజెపి సిద్ధాంతాలను అనుసరిస్తూ ముందుకు సాగాలన్నారు పార్టీ సిద్ధాంతాలను ఆశయాలను దాటవేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఖానాపూర్ మున్సిపల్ లోని 12 వార్డులను కైవసం చేసుకుని ఖానాపూర్ గడ్డపై కాషాయ జెండా ఎగురవేద్దామని ధీమా వ్యక్తం చేశారు. ప్రతి కౌన్సిలర్ వార్డుల్లో బిజెపి పార్టీ అధిష్టానం సర్వేల ద్వారా అభ్యర్థుల ఎంపిక ఉంటుందని, ఆశావాహులు వార్డుల్లో పనిచేసి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆకుల శ్రీనివాస్, అసెంబ్లీ కన్వీనర్ అంకం మహేందర్, జిల్లా ప్రధానకార్యదర్శి రవీందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి మధుర శ్రీనివాస్,మండల అధ్యక్షులు పుప్పాల ఉపేందర్,పట్టణ ప్రధాన కార్యదర్శులు సురేందర్ రమేష్, శ్రీనివాస్, సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## నిర్మల్ జిల్లా కేంద్రంలోనే కేంద్రీయ విద్యాలయాన్ని ఏర్పాటు చేయాలి



**ఖానాపూర్, జనవరి 12 (ప్రజా జ్యోతి):** ప్రభుత్వం మంజూరి చేసిన కేంద్రీయ విద్యాలయాన్ని నిర్మల్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలని పెంబి మండలం కేంద్రంలో తహసీల్దార్ లక్ష్మణ్ కు సోమవారం పలువురు నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, బాసర లో కాకుండా నిర్మల్ లో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేస్తే అందరికి అనుకూలంగా ఉంటుందని, ఇక్కడ అన్ని వసతులు ఉన్నాయని, భవిష్యత్ లో రైల్వే స్టేషన్ కూడా అవుతున్నందున చుట్టు పక్కల ప్రాంతాల విద్యార్థులకు రాకపోకలకు సులభంగా ఉంటుందని పేర్కొన్నారు. బాసర లో ఐఐటీ ఉందని, నిజామాబాదు కు నవోదయ ఇచ్చారని, నిర్మల్ లో కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల జనాభా ఎక్కువగా ఉందని, నిర్మల్ విద్యా కేంద్రంగా మారుతుందని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మల్లేపలి సత్యనారాయణస్వామి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు స్వప్నిల్ రెడ్డి, నాయకులు ప్రశాంత్ రెడ్డి, నర్సయ్య, శంకర్, నారాయణ, సూదుల శంకర్ తదితరులు పాల్గొన్నారు. మీ సేవా కేంద్రం ప్రారంభం పెంబి మండలం కేంద్రంలో సోమవారం మీ సేవ కేంద్రం ప్రారంభం చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ లక్ష్మణ్, ఎంపీడీఓ సుధాకర్ రెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ విద్యా సంస్థల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలి



**నిర్మల్, జనవరి 12 ( ప్రజా జ్యోతి ):** నిర్మల్ జిల్లా కేంద్రంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ విద్యాసంస్థల నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని అన్ని జిల్లాల కలెక్టర్లను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ విద్యాసంస్థల నిర్మాణంపై ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అల్లూరి లక్ష్మణ్ కుమార్ లతో కలిసి సిఎస్ రామకృష్ణారావు హైదరాబాదు నుంచి వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలోని విద్యార్థులను ప్రపంచ స్థాయిలో పోటీలో ముందు వరుసలో ఉంచేందుకు ఇంటిగ్రేటెడ్ యంగ్ ఇండియా రెసిడెన్షియల్ విద్యాసంస్థలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నెలకొల్పుతుందని అన్నారు. జిల్లాల వారీగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణానికి సంబంధించి స్థల సేకరణ, నిర్మాణ పనులు, తదితర అంశాలపై జిల్లాల వారీగా కలెక్టర్లతో సమీక్షించారు. కలెక్టర్లు ఎప్పటికప్పుడు ఈ నిర్మాణాలపై సమీక్షిస్తూ ఉండాలని ఆదేశించారు. ప్రత్యక్షంగా క్షేత్రస్థాయిలో నిర్మాణ ప్రదేశాలకు వెళ్లి పర్యవేక్షించాలని సూచించారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణ పనుల్లో తప్పనిసరిగా నాణ్యత ప్రమాణాలు పాటించాలని పేర్కొన్నారు. అంతకుముందు సిఎస్ రామకృష్ణారావు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ లో భాగంగా మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు తగు ఏర్పాట్లను పూర్తి చేయాలని ఆదేశించారు. ఎన్నికల విధులలో పాల్గొనబోయే అధికారులకు శిక్షణ ఇచ్చేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. తగినంత మంది సిబ్బంది అందుబాటులో ఉన్నారో లేరో పరిశీలన చేసుకోవాలని సూచించారు. తగినంత సిబ్బంది, సామగ్రి సమకూర్చుకోవాలని పేర్కొన్నారు. ఎఫ్ఎస్టి, ఎస్ ఎస్ టి బృందాల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని వివరించారు. ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్ వెలువడగానే ఎన్నికల ప్రవర్తన నియమావళి కట్టుదిట్టంగా అమలయ్యేందుకు చర్యలు చేపట్టాలని చెప్పారు.

# హెల్మెట్ ప్రాణాలను రక్షిస్తుంది



ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 12, (ప్రజా జ్యోతి): హెల్మెట్ యొక్క ప్రాధాన్యతన తెలియజేసి ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలియజేశారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా సోమవారం అన్ని పోలీస్ స్టేషన్ల వారీగా బైక్ ర్యాలీలను నిర్వహించి, రోడ్డు భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణ పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సిబ్బంది ప్రతి ఒక్క రూ హెల్మెట్ ను ధరించి ప్రజల కు ఆదర్శంగా నిలవాలని తెలిపారు. అనుకోని సందర్భం లో ప్రమాదం సంభవించినప్పుడు ప్రాణాపాయం లేకుండా హెల్మెట్ కాపాడుతుందని తెలిపారు. ప్రమాదంలో కుటుంబ పెద్ద కు ఆపద ఏర్పడినప్పుడు, కుటుంబ భవిష్యత్తు అయోమయంలో పడుతుందని తెలిపారు. పోలీసులు హెల్మెట్ ధరించాలని ప్రోత్సహించేది ప్రజల రక్షణ భద్రత లో భాగంగానే అని తెలిపారు .రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా ఈరోజు అదిలాబాద్ జిల్లా కేంద్రంలో జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద నుండి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీ ఎస్ సారథ్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వయంగా జిల్లా ఎస్పీ పాల్గొని ప్రజలకు రోడ్డు భద్రత పై, ట్రాఫిక్ నియమాలపై, హెల్మెట్ ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద ప్రారంభమైన ర్యాలీ వినాయక్ చౌక్, దేవి చందు చౌక్, గాంధీ చౌక్, అంబేద్కర్ చౌక్, గర్ల్స్ హై స్కూల్, బస్ స్టాండ్, కలెక్టర్ చౌరస్తాకు చేరుకొని పూర్తయింది. ఈ కార్యక్రమంలో దాదాపు 200 మంది ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ ధరించి పాల్గొన్నారు. ఈ సంవత్సరం రోడ్ సేఫ్టీ క్లబ్ ఏర్పాటు చేసి రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయడం జరుగుతుందని. జిల్లా వ్యాప్తంగా 20 శాతం రోడ్డు ప్రమాదాలు తగ్గించడమే లక్ష్యం గా పోలీసు వ్యవస్థ నూతన ప్రణాళికను అవలంబిస్తూ ప్రమాదాల నివారణకై కృషి చేస్తుంద ని తెలిపారు. వాహనదారులు కచ్చితంగా ట్రాఫిక్ నియమాల ను పాటించాలని రాంగ్ సైడ్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్,ట్రిపుల్ రైడింగ్ లాంటివి చేయకుండా, మైనర్లు వాహనం నడపకుండా తల్లిదండ్రులు పర్యవేక్షణ ఉండాలని తెలిపారు. ముఖ్యంగా యువత ట్రిపుల్ రైడింగ్ లు, రాష్ డ్రైవింగ్, రేసింగ్ లు లాంటివి చేయకుండా ఉండాలని తెలిపారు. యువత భవిష్యత్తును దృష్టి లో ఉంచుకొని వాహనాలు నడపాలని సూచించారు. ఈ మాసోత్సవాల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలను చైతన్య పరచడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర డిజిపి ద్వారా "అరైవ్ అలైవ్ అనే పేరుతో రోడ్డు భద్రతా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి సురేందర్ రావు, శిక్షణ ఐపి ఎస్ రాహుల్ కాంత్, డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, పట్టణ సిఐలు బి సునీల్ కుమార్, కర్ర స్వామి, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు డి వెంకటి, టి మురళి, ఎన్ చంద్ర శేఖర్ ట్రాఫిక్ ఎస్ఐలు దేవేందర్, మహేందర్, టీ జీఎస్పీ సిబ్బంది, స్పెషల్ పార్టీ, ఏ ఆర్, ప్రజలు యువత పాల్గొని విజయవంతం చేశారు.

# యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ విద్యా సంస్థల నిర్మాణం వేగంగా పూర్తి చేయాలి

ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 12, (ప్రజా జ్యోతి): యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ విద్యాసంస్థల నిర్మాణాలను నిర్ణీత గడువు లోగా పూర్తి చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్ని జిల్లాల కలెక్టర్ల ను ఆదేశించారు. సోమవారం సాయంత్రం హైదరాబాదు నుంచి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ విద్యాసంస్థల నిర్మాణ పురోగతిపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో కలిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సమక్షంలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలోని విద్యార్థులను ప్రపంచ స్థాయి పోటీలో ముందువరుసలో నిలిపేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ విద్యాసంస్థలను ఏర్పాటు చేస్తోందని తెలిపారు. జిల్లాల వారీగా స్థల సేకరణ, నిర్మాణ పనులు, తదితర అంశాలపై కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. నిర్మాణ పనులపై తరచూ సమీక్షలు చేపట్టి, క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ పెంచాలని సూచించారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. అంతకుముందు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మాట్లాడుతూ, రాబోయే మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లను సమయానికి పూర్తి చేయాలని కలెక్టర్లకు సూచించారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులకు శిక్షణ ఇవ్వాలని, తగినంత సిబ్బంది, సామగ్రి అందుబాటులో ఉన్నాయా లేదో పరిశీలించాలని తెలిపారు. ఎఫ్ఎస్టీ, 




ఎస్ఎస్టీ బృందాల ఏర్పాటు కు ప్రణాళికలు సిద్ధం చేయాలని, నోటిఫికేషన్ విడుదలైన వెంటనే ఎన్నికల ప్రవర్తనా నియమావళి కట్టుదిట్టంగా అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పనుల్లో జాప్యం లేకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టి, నిర్ణీత గడువులోగా నిర్మాణాలను పూర్తి చేస్తామని చెప్పారు. టీజీడబ్ల్యూఈఐడీసీ ఇంజనీర్లతో సమన్వయం చేస్తూ వచ్చే విద్యా సంవత్సరానికి పాఠశాలలను అందుబాటు లోకి తీసుకువస్తామని వివరించారు.అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్ష నిర్వహించి, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టి వచ్చే విద్యా సంవత్సరం నాటికి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. టెండర్ దశలో ఉన్న పనులకు సంబంధించిన అగ్రిమెంట్లను వెంటనే పూర్తి చేసి పనులు ప్రారంభించాలని సూచించారు. నిర్మాణ పనుల పురోగతిపై ప్రతి వారం ఆన్‌లైన్ మానిటరింగ్, ప్రతి నెల క్షేత్ర స్థాయి పరిశీలన చేపడతామని పేర్కొన్నారు. నిర్ణీత గడువులోగా నాణ్యత తో పనులు పూర్తి చేయకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# మున్సిపల్ ఎలక్షన్ లో యుగతులసి పార్టీ నుండి బరిలోకి దిగనున్న వి. సురేష్.



మావల : జనవరి 12 ( ప్రజ్యాజ్యోతి ) : ఆదిలాబాద్ జిల్లాలో హోరాహోరిగా జరిగే మున్సిపల్ ఎలక్షన్ లో ఈ సారి పోరుకు సై అంటున్న గోమాత ఫౌండేషన్ చైర్మన్ వి. సురేష్, ఈసారి తమ అభ్యర్థులకు అవకాశం కలిపిస్తున్నట్లుగా తెలుస్తుంది, యుగతులసి పార్టీ వ్యవస్థాపకులు కొలిశెట్టి శివకుమార్ నెలకొలిపినట్టు వంటి పాటీ నుండి కౌన్సిలర్ గా పోటీ చేసేందుకు పార్టీ టికెట్ ఇవ్వడంతో ఈ సారి మున్సిపల్ ఎలక్షన్లో వివిధ స్థానంలో అభ్యర్థులను నియమించనున్నట్లు,గోమాత ఫౌండేషన్ చైర్మన్ వి. సురేష్ మీడియాతో వెల్లడించారు యుగతులసి పార్టీ యొక్క గుర్తును కూడా ఫుట్ బాల్ ప్లేయర్ గుర్తుగా నియమించినట్లుగా వి. సురేష్ తెలిపారు, అనునిత్యం గోమాత సేవలో ఉంటూ తనదైన శైలిలో సేవాలాందిస్తూ ప్రజల మన్ననలు అందుకుంటున్నారు.

# ఏబీవీపీ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 163వ జయంతి వేడుకలు



ఖానాపూర్ జనవరి 12 (ప్రజా జ్యోతి): ఏబీవీపీ విద్యార్థి పరిషత్ ఖానాపూర్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక వివేకానంద చౌక్ లో వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా 163వ జయంతి ఉత్సవాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ వివేకానంద ఆశయాలు ఆదర్శాలను అలవర్చుకోవాలని పలువృతం ప్రసంగాల్లో అన్నారు ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు దుర్గ ప్రసాద్ పవన్ గౌడ్ వివిధ క్షేత్రాల నాయకులు ప్రతినిధులు పాల్గొన్నారు బిజెపి నాయకులు కీర్తి మనోజ్, ఉపేందర్ అంకం మహేందర్ సురేందర్,రవీందర్ రెడ్డి ,కొండవీని రమేష్ సంతోష్ ఏబీవీపీ పూర్వ కార్యకర్తలు కిషన్ రెడ్డి గ జితేందర్ ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు పడాల ప్రభాకర్ ,విస్తారక్ ఆకాష్ హిందూ ఉత్సవ సమితి నాయకులు అల్లాడి వెంకటేశ్వర్లు మంత్ర రాజం సురేష్ వివిధ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధి పనుల పై స్థానికులతో చర్చ

నిర్మల్, జనవరి 12 (ప్రజా జ్యోతి): నిర్మల్ పట్టణంలోని 14వ వార్డు తారకరామా నగర్‌ను స్థానిక ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి సందర్శించారు. వార్డులో చేపట్టనున్న అభివృద్ధి పనులపై స్థానికులతో చర్చించారు. ఈ సందర్భంగా 14వ వార్డు అభివృద్ధికి రూ.75 లక్షల నిధులు మంజూరైనట్లు తెలిపారు. పెండింగ్ సమస్యల పరిష్కారానికి అధికారులతో మాట్లాడతానని హామీ ఇచ్చారు. వార్డు సమస్యలపై నిరంతరం కృషి చేస్తున్న యువకుడు పొన్నం రాహుల్ గౌడ్‌ను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు.

